18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 21 డిసెంబర్ 2024 | పేజీలు 12

గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ విషయంలో నూ

## పార్టీలు చూశారు

**ప్రజల ఆరోగ్యానికి రాజకీయాలకు ఏంటి సంబంధం.. పరిటాల సునీత**

**అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకతీతంగా నిధులు ఇస్తున్నారు**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**



**రాప్తాడు, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందించాలన్నా రాజకీయాలు చూశారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు వివిధ అనారోగ్య కారణాలతో వైద్యంకోసం వెళ్లిన సమయంలో ఆరోగ్య శ్రీ వర్తించకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారు ఆర్థిక సాయం చేయాలని దరఖాస్తులు చేసుకున్నారు. ఎమ్మెల్యే సునీత చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ నిధులు వచ్చేలా చూశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో 9మందికి 19 లక్షల 42 వేల 354 రూపాయలు విలువగల చెక్కులను అందజేశారు. బాధితులు ఎమ్మెల్యే సునీతకు

మిగతా 2లో

మాదక ద్రవ్యాల అనర్థాలపై

## విస్తృతంగా అవగాహన నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురము మేజర్ న్యూస్:** వైజాగ్ వైపు నుండి వచ్చే రైళ్లను, బస్సులను, ప్రైవేటు వాహనాలను తరచూ తనిఖీలు చేపట్టాలని, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో చేపట్టాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని అడిషనల్ ఎస్పీ డివి.రమణ మూర్తితో కలిసి శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైజాగ్ వైపు నుండి వచ్చే రైళ్లను, బస్సులను, ప్రైవేటు వాహనాలను తరచూ తనిఖీలు చేపట్టాలని, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా ప్రతి పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు)

మిగతా 2లో




## భారీ శబ్దాల సైలెన్సర్లపై ఎస్పీ కొరడా

**నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న 110 టూవీలర్ల సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించిన జిల్లా ఎస్పీ**

**ద్విచక్ర వాహనాలకు భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

అనంతపురంలో టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ కొరడా ఝుళిపించారు. నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న 110 టూవీలర్ల సైలెన్సర్లను స్థానిక క్లాక్ టవర్ సమీపంలో ఎస్పీ గారు రోడ్డు రోలర్తో తొక్కించి ధ్వంసం చేయించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మిగతా 4లో



వినతులను క్షేత్రస్థాయిలో

## పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ప్రజా వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు,తాహసిల్దార్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతి అంశానికి రికార్డు కలిగి ఉండాలని ఆదేశించారు, త్వరలో జరిగే రాష్ట్రస్థాయి సమావేశాలలో సంబంధిత ఆర్డీవోలు పాల్గొంటారని ఆయా సమావేశాల్లో మీ డివిజన్ కి సంబంధించిన

మిగతా 3లో



## రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలి

**ఎమ్మెల్యే కాలవ సహకారంతో నూతన భవనం ప్రారంభిస్తాం**

**ఆసుపత్రిలోని ఖాళీలను భర్తీ చేస్తాం**

**ఆకస్మిక తనిఖీ అనంతరం మీడియాతో డీసీహెచ్ఎస్ రవిపాల్**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలని డీసీహెచ్ఎస్ రవిపాల్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిష్టర్లు తనఖీ చేసిన ఆయన ఆపరేషన్ థియేటర్,వార్డులను

02

విద్యుత్ ఆదాలో

## తాడిపత్రి మున్సిపాలిటీకి స్వర్ణ పతకం

**విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్ కమిషనర్కు అందజేత**

**విద్యుత్ ఆదాలో ప్రత్యేక చొరవ**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:**




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో విద్యుత్ ఆదాలో ప్రథమ స్థానంలో నిలిచిన తాడిపత్రి మున్సిపాలిటీ కి రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. విజయవాడలోని తాజ్ వివంత హెూటల్ లో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్, ఏపీ సిపిడిసిఎల్ సిఎండి పాత శెట్టి, ఏపీ జెన్కో ఎండి చక్రధర బాబు, రాష్ట్ర విద్యుత్ కన్జర్వేషన్ మిషన్ సీఈవో బి ఏ వి పి కుమార్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతిని అందజేశారు.

04



## గార్లదిన్నె పోలీస్ స్టేషన్ తనిఖీ

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల, దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. నేరాలు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి... ఘటనా స్థలంలోని ఆధారాలు సేకరణ మొదలు చార్జిషీటు దాఖలు వరకు నాణ్యతగా విధులుండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు గట్టిగా కృషి చేయాలి...వాహనాల తనిఖీ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించి ఉల్లంఘనదారులపై లోతుగా చర్యలుండాలి. రోడ్డు భద్రత నిబంధనలు, మత్తు పదార్థాలు- అనర్థాలు, సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో తరుచూ జరుగుతున్న నేరాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. బీట్స్ బాగా పెంచాలి. డైనమిక్

మిగతా 03

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టినట్లు ఏఈ విజయ్ కుమార్ తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో ఆధ్వర్యం లో గత కొద్ది సంవత్సరాలుగా ఉన్న పాత విద్యుత్ పరికరాలను తొలగించి కొత్త పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పనులు ముగిసిన అనంతరం యధాతధంగా విద్యుత్ సరఫరా అవుతుందని ఏఈ విజయ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులకు మహిళా చట్టాలు, సైబర్ మోసాలపై అవగాహన

### -పాల్గొన్న సీఐ చిన్న గౌస్ ఎస్ఐ శివ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు శుక్రవారం ఎస్సై శివతో కలసి అవగాహన కార్యక్రమంను ఉరవకొండ రూరల్ సి.ఐ చిన్నగౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మహిళా చట్టాలు, చిన్నారుల రక్షణ చట్టాలు (పిఓసిఎస్ఓ) గురించి మరియు సైబర్ మోసాలు, బాల్య వివాహాలు – అనర్థాలు, రోడ్డు భద్రతల పట్ల అవగాహన చేశారు. అలాగే విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులకు ఏ సహాయం కావాలన్నా ఏ క్షణమైనా పోలీస్ వారు మీకు తోడుగా ఉన్నారని ఎలాంటి సమస్య అయిన డయల్ –100/112 నెంబర్లకు తెలియజేసి తక్షణ రక్షణ పొందవచ్చుని పై వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ విషయంలో నూ

## పార్టీలు చూశారు

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో కూడా గతంలో రాజకీయాలు చూశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో చాలా సీరియస్ గా ఉన్నారని.. పేదల ఆరోగ్య విషయంలో ఎక్కడా రాజకీయాలు చూడవద్ద ని చెబుతున్నారన్నారు. అందుకే సీఎంఆర్ఎఫ్ విషయంలో అడిగిన వెంట నే ఎంతైనా చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## మాదక ద్రవ్యాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన నిర్వహించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో పిల్లల తల్లిదండ్రులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖ వారితో కలిసి సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. పంటల సాగులో గంజాయి సాగు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులకు సూచించారు. మండల స్థాయి అధికారులతో తరచుగా పర్యవేక్షణ చేసేలా చూడాలన్నారు. ఒరిస్సా, వైజాగ్, అరకు తదితర ప్రాంతాల నుండి వచ్చే ప్రభుత్వ, ప్రైవేటు బస్సులను, వాహనాలను తరచుగా తనిఖీలు నిర్వహించాలని అనుమానితులను పోలీసులతో కలిసి సమన్వయం చేసుకొని తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ డివి.రమణమూర్తి మాట్లాడుతూ గత సమావేశం తర్వాత నవంబర్ 16 నుండి డిసెంబర్ 19 వరకు ఒక కేసు నమోదయిందని, నలుగురు నిందితులలో ముగ్గురిని రిమాండ్ కు పంపామని వారి నుండి 1.521 కేజీ గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాడినట్లు గాని, రవాణా చేసినట్లు తెలిసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఐసిడిఎస్ పీడీ వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిని, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రైల్వే, అటవీ శాఖ, ఇంటర్మీడియట్ బోర్డ్, వైద్య ఆరోగ్యశాఖ, పాలిటెక్నిక్, జేఎన్టీయూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామస్థాయిలో భూ సమస్యలు

## పరిష్కరించే దిశగా చర్యలు

### రాయంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్, రీ సర్వే ఉప తహసిల్దార్ పవన్, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు తెలిపారు. మండలంలోని రాయంపల్లి రెవెన్యూ గ్రామంలో శుక్రవారం ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అనంతపురం జిల్లా తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు 2024 డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు రెవెన్యూ సదస్సులు సద్విని యోగం చేసుకోవాలని చెప్పారు. ప్రజలు పలు సమస్యలపై అధికారులకు పది అర్జీలను సమర్పించారు. గ్రామాల్లో త్వరలో రీ సర్వే నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేబడుతున్నట్లు, గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న మిగులు భూముల సమస్యలు పరిష్కరించుకుంటే రీ సర్వే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అధికారులు తెలిపారు. మ్యు టేషన్ సమస్యలకు అర్జీలను సమర్పిస్తే త్వరలో పరిష్కరిస్తామని గుర్తు చేశారు. ప్రజలు భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, ప్రస్తుతం తమ సమస్యలకు ఇక్కడే పరిష్కారం చూపుతామని అధికారులు సదస్సు దృష్టికి తెలిపారు. జనసేన మండల ఉపాధ్యక్షులు గుడిసెల రాజేష్ గ్రామంలో హిందూ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి వస్కేరి మహేష్, సచివాలయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కే విజయ్ కుమార్, గ్రామ సర్వేయర్లు హేమంత్, ప్రశాంత్, వీఆర్వో నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎడ్విన్, వెల్ఫేర్ సహాయకులు విశ్వనాథ్, మహిళా పోలీస్ పక్రుణ్ణి, గ్రామ ఉద్యాన సహాయకురాలు మీనాక్షి, ఏఎన్ఎం ముంతాజ్, దేవదాయ శాఖ సిబ్బంది పురుషోత్తం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రిలోని వైద్యుల పనితీరు, వారు కండక్ట్ చేస్తున్న ఆపరేషన్లు, ఎన్టీఆర్ వైద్య సేవల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీసినట్లు తెలి పారు. ఎవరెవరు ఏఏ వైద్య సేవలు అందిస్తు న్నారు, సమయపాలన గురించి విచారించినట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో వైద్యుల కొరతను గుర్తించినట్లు ఆయన తెలిపారు. .ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకుఅన్ని విభాగాల్లో వైద్య సేవలు అందించడం కోసం లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. అలాగే గైనకాలజిస్టు అందుబా టులో ఉండడంతో సాధారణ కాన్పు లను కూడా ప్రభుత్వాసుపత్రిలోనే వందకు పైగా జరిగేలా ఏఎన్ఎం మరియు ఆశాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇక్కడున్న స్పెషలిస్టులకు తగిన విధంగా ఆర్థోపెడిక్స్‌లో వికలత్వ సర్టిఫికెట్ ధృవీకరణ ఇక్కడ జరుగుతోందని , మిగిలిన స్పెషలిస్టులు వచ్చిన తరువాత రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో వికలత్వ ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు.ఆసుపత్రి పరిధిలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఇక్కడున్న ఎమ్మెల్యే సహకారంతో నూతన భవనం ప్రారంభం అయితే ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి మా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని హామీ ఇచ్చారు.ఆసుపత్రి సమస్యలను బీజేపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి వసుం ధర మా దృష్టికి తెచ్చిన సమస్యలను ఆరోగ్య శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్లను న్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలోడాక్టర్లు మెర్సీ జ్ఞానసుధ, ఉమామ హేష్, మోహన్ సాయి, రాధ, ప్రదీప్తి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మీ బేబీ ఆరోగ్యంగా ఉంటుంది : డాక్టర్ లక్ష్మీనారాయణ



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో క్లినిక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మీ బేబీ ఆరోగ్యంగా ఉంటుంది అని తెలియజేశారు. క్లినిక్ డే లో వచ్చిన గర్భవతులకు రెగ్యులర్ చెకప్స్, ఆరోగ్య పరీక్షలు మరియు రక్త పరీక్షలు నిర్వహించామని తెలిపారు, గర్భవతులు తీసుకోవాల్సిన ఆహారం ధాన్యాలు, చపాతి రైస్, పప్పులు, బటాని మొలకలు, పాల పదార్థాలు, ఆకుకూరలు, బిడ్డకు అవసరమైన పోషకాలు యొక్క సరైన సమపాళ్లలో తీసుకోవడం వల్ల కడుపులో బిడ్డ వృద్ధి చెందడానికి సహాయపడుతుంది అని తెలిపారు. కడుపులో బిడ్డ సుమారు మూడు కేజీలు బరువు ఉండడానికి కేలరీలు న్యూట్రియన్స్ చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, సూపర్ వైసర్ లు రవీంద్ర, యశోద, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఆరోగ్య కార్యకర్త రమేష్ బాబు, ఎంఎల్‌పిఎస్ లు జయ, లోకేశ్వరి, చంద్రకళ, ఎఎన్ఎం త్రివేణి, ఆశా కార్యకర్తలు చంద్రకళ, అనితా, రోజా తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలోని కరుట్ల పల్లి గ్రామంలో శుక్రవారం రోజున స్థానిక వాల్మీకుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,హోమాలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు జ్యోతులను మోసుకుని ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి మహర్షికి సమర్పించారు. ఈ మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి వాల్మీకులు పెద్దఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగించారు.

## నేడే తగ్గుపర్తి గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో శనివారం రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తారని ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా పరిసరాలు ప్రాంతాల్లో పంట పొలాలపై పరిశోధనలు చేయడం జరిగిందని ఆ పంటలపై ఎలా దిగుబడి పెంచుకోవాలని, ఎలాంటి మందులు వాడాలని, రైతులకు వివరంగా తెలపడం జరుగుతుందని, రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నచో రేపు సదస్సుకు శాస్త్రవేత్తలు కూడా వస్తారని వారితో సమస్యలను తీర్చుకోవచ్చుని కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమం కెవి కె కళ్యాణదుర్గం వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల గోబ్బురు, ప్రకాశం జిల్లా రావేప్ విద్యార్థులచే రాముల గుడి దగ్గర తగ్గుపర్తి గ్రామంలోకార్యక్రమం నిర్వహించబడనని తెలిపారు.

## వివాహానికి హాజరైన తెదేపా నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు రామలక్ష్మణ వీరి కూతురి వివాహం కూడేరు జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయము నందు అంగరంగ వైభవముగా వివాహ వేడుకలు జరిగాయి. వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగాజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ముఖ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, బాటా వెంకటేష్, నారాయణస్వామి, అరవకూరు పుట్టా నరేష్, గొల్ల వెంకటేష్ యాదవ్, అక్కలప్ప,రమేష్, వారాదప్ప, చిట్టి రాజన్న తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

### - రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడి పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ, వారికి నాణ్యమైన భోజనం అందించాలని తెదేపా రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం సూచించారు. మండల పరిధిలోని రేణుమాకులపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన స్కూల్ కమిటీ చైర్మన్ బోయపురుషోత్తంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. అక్కడ సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

**రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం :** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం ఆధ్వర్యంలో గ్రామంలో బీసీ కాలనీ నుంచి ఎస్సీ కాలనీ వరకు ఉపాధి నిధులతో మంజూరైన రోడ్డుకు భూమి పూజలు నిర్వహించి ఆయన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవినేని శ్రీరాములు, దేవినేని రాధాకృష్ణ,తెదేపా యువ నాయకులు దేవినేని రణధీర్, దేవినేని భాస్కర్, గుత్తా నరసింహులు, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి బూత్ కన్వీనర్లు, రేషన్ డీలర్, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.



# ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నవోదయ కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు వారి కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లాలోని ఆదోని మండలం పెద్ద తుమ్మల గ్రామానికి చెందిన కురుబ శివ (14) అనే యువకుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సెంట్రింగ్ పనుల కోసం జిల్లా కేంద్రానికి వచ్చాడు. తాను బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి వారు ఉంటున్న అద్దె నవాసంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడు ఎంతసేపటికి రాకపోవడంతో వారి తోటి కార్మికులు అద్దెకు నివాసం ఉంటున్న రూము వద్దకు వెళ్లి చూడగా అతను ఉరేసుకొని విగత జీవిగా పడి ఉన్నాడు. దీంతో హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్.. -వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గేట్ సమీపంలో ట్రాక్టర్ ద్విచక్ర వాహనదారున్ని ఢీకొనడంతో శ్రీరంగాపురం గ్రామానికి చెందిన హరిజన తిమ్మరాజు (51) మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు బెలుగుప్ప నుండి సొంత గ్రామమైన శ్రీరంగాపురంకు ద్విచక్రవాహంలో పోతుండగా నక్కలపల్లి గేట్ దగ్గర గుండ్లపల్లి నుండి బెలుగుప్ప కు గడ్డి లోడుతో వస్తున్న (ఏపీ 21 ఏజీ 8886) నెంబర్ ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తిమ్మరాజు తలకు బలమైనరక్త గాయాలతో కిందికి పడగా కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి అప్పటికే చనిపోయారని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక్క కూతురు ఉన్నారు. మృతుని భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివ తెలిపారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలన

### మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని వజ్రకరూర్ మండలం లోని పొట్టిపాడు మండల పరిషత్ పాఠశాల, ఛాయాపురంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను వజ్రకరూరు మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పొట్టిపాడు మండల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి అక్కడ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఛాయాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మేటివ్ అసెస్మెంట్ గణిత పరీక్షలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు.

# గార్లదిన్నె పోలీస్ స్టేషన్ తనిఖీ

▸▸ మొదటి పేజీ తరువాయి



బీట్లు అమలు చేయాలి. స్టేషన్ పరిధిలో ఏ ఘటన ఏ సమయంలో జరిగినా నిర్దేశిత రెస్పాన్స్ టైం లోపే చర్యలు తీసుకోవాలన్నారు. బీట్లు పర్యవేక్షణాధికారులు అలెర్ట్‌గా ఉండి తరుచూ బీట్లు చెక్ చేయాలి అని తెలిపారు. మహిళా పోలీసులు, సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన గ్రామాలకు సంబంధించిన సమాచారాన్ని, రౌడీలు, సస్పెక్ట్ లు మరియు పాత నేరస్తులకు సంబంధించిన నేర చరిత్ర మరియు ప్రస్తుత జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి పరిష్కార దిశగా జవాబుదారీతనంతో చర్యలు చేపట్టాలి. క్రమశిక్షణారహితంగా సిబ్బంది వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. వారు నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు. జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించిన సమయంలో ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, గార్లదిన్నె ఎస్సై గౌస్ బాషా మరియు సిబ్బంది హాజరుగా ఉన్నారు.

# పంటల సాగులో రైతులు మెలుకువలు పాటించాలి

### మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు తమ పంటల సాగులో మెలుకువలు పాటించాలని, రైతులు తరచూ ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి చేస్తే వంటలను తెగల నుంచి నివారించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం పరిధిలో సాగైనా పప్పు శనగ పొలాలను మండల వ్యవసాయ అధికారి శుభకర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటకు ప్రధానంగా సోకిన ఎండు తెగలను గుర్తించి రైతులకు అవసరమైన సూచనలు చేశారు. విత్తు సమయంలో ట్రైకోడెర్మా వేరిడీ తో విత్తన శుద్ధి చేసుకుంటే తెగులును అరికట్టుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పప్పు శనగ పంటను ఎండు తెగులు సోకిందని, తెగులు నివారణకు అవసరమైన మందులను పిచికారి చేయాలని తెలిపారు. కాంటాప్ ప్లస్ ( హెక్సా కొనజోల్) రెండు ఎంఎల్ ఒక లీటర్ నీటికి లేదా కవచ్ ( క్లో రొంతనిల్) 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే ఎండు తెగలు ఉధృతి నివారించుకోవచ్చని రైతులకు వివరించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత భీమా యోజన గడువును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల ( డిసెంబర్) 31 వరకు పొడిగించినట్లు గుర్తు చేశారు. పప్పు శనగ, జొన్న, మామిడి, టమోటా వేసిన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలని తెలిపారు. దగ్గరలో ఉన్న మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్ లో బీమా ప్రీమియంను చెల్లించుకోవచ్చని, ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెరికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, స్థానిక రైతులు రఘునాథ్, రామన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 535 సర్వేనెంబర్ భూములను పరిశీలించిన జిల్లా సర్వేయర్, భూమి రికార్డుల అధికారి రూప్లా నాయక్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో 535 సర్వేనెంబర్ లోని భూములను శుక్రవారం జిల్లా సర్వేయర్ మరియు భూమి రికార్డుల అధికారి పరిశీలించాడు. ఏపీఐసీసీ భూములను, అహుడ వెంచర్లను, 535 సర్వేనెంబర్లో ఆక్రమునకు గురైన భూములను, అందులో సాగుచేసిన పంటలను పరిశీలించారు. అనంతపురం బళ్లారి జాతీయ రహదారి నుంచి ఏపీ ఐసీసీ భూములలోకి రహదారికి సంబంధించిన సర్వే నంబర్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ రూప్ల నాయక్, అనంతపురం డిఐఓ ఎస్, గుప్తా, కూడేరు ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా, కూడేరు వీఆర్వో రమేష్, మండల సర్వేయర్ ఆయేషా సిద్ధికి, కమ్యూనిటీ సర్వేయర్ కూడేరు, వసీం ఖాన్, విలేజ్ సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి క్యాంపులో మలేరియా ముందస్తు నివారణ చర్యలు

### - సబ్ యూనిట్ అధికారి మద్దయ్య



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి ఎన్‌సిసి క్యాంపు నందు డిసెంబర్ 21 నుండి 31 వ తారీకు వరకు నిర్వహించే ఎన్‌సిసి క్యాడెట్లా శిక్షణ కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్రము మరియు మన రాష్ట్రములోని వివిధ జిల్లాల నుండి శిక్షణా నిమిత్తము వస్తున్న సుమారు 500మంది క్యాడెట్లు, 50 మంది సిబ్బంది ఆరోగ్యమును దృష్టిలో ఉంచుకొని మలేరియా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఎన్. సి.సి క్యాంపు లో గల 60రూములలో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య పర్యవేక్షణలో మలాథియాన్ డబ్ల్యూడిపి 25% అనే మందును పిచికారి చేయించారు. దోమలు ఎక్కువగా ఉన్నందువలన ఇక్కడకు వచ్చే క్యాడెట్లు మరియు శిక్షణ ఇచ్చే శిక్షకులు మలేరియా బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సబ్ యూనిట్ అధికారి తెలియజేశారు. ఈ మలాథియాన్ డబ్ల్యూ డి పి మందు ప్రభావము 6 నుండి 8 వారాల వరకు ఉంటుందని తెలియ జేశా రు. ప్రతి రెండు మాసాలకు ఒకసారి ఎన్‌సిసి క్యాంప్ నందు ఈ ముంద స్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్లు నూర్ భాషా, శ్రీధర్ మూర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు ఆరోగ్య పర్యవేక్షకుడు రవీంద్ర, ఆరోగ్య కార్యదర్శి ఎస్ఎస్ భాను మరియు ఆశా కార్యకర్త పెద్దక్క పాల్గొన్నారు.

## వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

పలు అంశాలపై మీకు అవగాహన కలిగి ఉండాలని, నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలని ఆదేశించారు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని, ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన వినతులు, పరిష్కరించిన లబ్ధిదారులు వివరాలు సమగ్ర నివేదికలో ఉండాలని. అలాగే సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన వినతలు తిరస్కరించడానికి గల కారణాల తెలుపుతూ నివేదికలు సంబంధిత అధికారుల దగ్గర ఉండాలని ఆదేశించారు.రెవెన్యూ అంశాలకు సంబంధించిన కంటెంట్ కేసు జిల్లాలో 32 ఉన్నాయని,ఆయా డివిజన్ల ఆర్డీవోలు హైకోర్టులో కౌంటర్ ఫైల్ దాఖలు చేశారా లేదా చూసుకోవాలని ఆదేశించారు.ఫ్రీహోల్డ్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్డీవో లను ఆదేశించారు. ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయడానికి అందరూ తహాశీల్దార్లతో సమన్వయం చేసుకోవాలని, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి వచ్చిన వినుతులు త్వరితగతిన పరిష్కరించాలని, అలాగే లోకాయుక్త కేసులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. క్లెయిమ్స్ 4633 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 3904 పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఫారం-6,7,8 సంబంధిత బిఎల్వోలు సమగ్ర విచారణ జరిపి తప్పులు లేని ఓటర్ల జాబితా సవరణకు నివేదికలు సిద్ధం చేయాలని, అందులో మీ పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సెక్షన్ల సూపర్డెంట్ లు పాల్గొన్నారు.



## భారీ శబ్దాల సైలెన్సర్లపై ఎస్పీ కొరడా

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రజలు అసౌకర్యానికి గురి కావడమే కాకుండా శబ్ద కాలుష్యం ఏర్పడు తుందన్నారు. ఒక్కోసారి సాటి వాహన చోదకులు ఏకాగ్రత లోపించి ప్రమాదా లకు గురయ్యే అవకాశముందన్నారు. వీటన్నిం టినీ దృష్టిలో ఉంచుకుని టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుం టూ తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈనేప థ్యంలో కంపెనీ ఇచ్చే సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని వాహనదారులకు సూచించారు. అధిక శబ్ధాలు వచ్చే సైలెన్సర్ల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా.. వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్?లపై క్రిమినల్? చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదాలో తాడిపత్రి మున్సిపాలిటీకి స్వర్ణ పతకం

▸▸ మొదటి పేజీ తరువాయి




తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో వీధి దీపాలు, నీటి సరఫరా లో మోటార్ల వినియోగంలో విద్యుత్ ను ఆదా చేసిన సందర్భంగా తాడిపత్రి మున్సిపా లిటీకి స్వర్ణ పతకం లభించింది. ఈ సంద ర్భంగా తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సి పల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, అధికారులు సిబ్బంది చేసిన సేవలు ఎనలేనివ్వని కొనియాడారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియ జేశారు. తాడిపత్రి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తామని తెలిపారు.

## గంగవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు ను తహసీల్దార్ సి.షర్మిల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వ హించారు. ముందుగా అధికారులు సీఎం చంద్రబాబు నాయుడు సందే శం చదివి వినిపించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ కార్యక్ర మం యొక్క ముఖ్య ఉద్దేశంను ప్రజలకు రైతులకు వివరించారు. భూ సమస్యలు ఉన్న రైతులు తమ సమస్యలను అధికారులకు అర్జీ రూపంలో తెలిపారు. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందని. భూ సమస్యలను యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావచ్చు. అధికారులు నిర్దేశించిన సమయంలోగా దరఖా స్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తారు అన్ని పిటిషన్లు ఆర్‌టిజిఎస్ గ్రీవెన్స పోర్టల్ లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్ నమోదు చేస్తారు. భూ కొలతలు తేడాలు సర్వే నంబర్లు తేడాలు సర్వే నంబర్ లో మార్పులు వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య భూ విస్తీర్ణంలో తేడాలు, వంటి వాటిపై పరిష్కారం చూపుతారని. గ్రామంలో రైతులు భూ మరియు ఇతర సమస్యల ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామదేవి, విఆర్వో రాజశేఖర్, విలేజ్ సర్వేయర్ రాజు, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పట్టణంలో రోడ్ల అభివృద్ధికి... రూ.కోటి 90లక్షల ఉపాధి నిధులు మంజూరు

### పట్టణంలో భద్రప్ప బావి వద్ద రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతున్నట్లు, ఇందులో భాగంగా పట్టణంలో రోడ్ల నిర్మాణ పనులకు రూ.కోటి90లక్షల ఉపాధి నిధులు మంజూరైనట్లు తెదేపా నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, బూత్ కన్వీనర్ నిమ్మల ప్రసాద్, దొనపర్తి ప్రతాప్, శంకర్ సుదర్శన్, బెస్త రమేష్ తెలిపారు. పట్టణంలోని పదవ వార్డు భద్రప్ప బావి బూత్ నంబర్ 136 నందు శు క్రవారం బూత్ కన్వీనర్ నిమ్మల ప్రసాద ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. మొదట పట్టణంలోని రహదారుల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు స్థానిక పార్టీ నాయకులు ధన్యవాదములు తెలిపారు. రోడ్డు



నిర్మాణ పనులు నాణ్యతగా, సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, బూత్ కన్వీనర్ నిమ్మల ప్రసాద్న మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అభివృద్ధిని గాలికి వదిలేశారని, దెబ్బతిన్న రహదారుల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల అభివృద్ధితోపాటు రోడ్ల మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చాకలి తిరుపతయ్య, వేల్పుల ఎర్రి స్వామి, కారు పోతుల సీతారాములు, దేవి హరి, పుల్లా జయప్రకాష్, ముల్లా అబ్దుల్లా, విరుపాక్షి, తెదేపా మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఘనంగా సంజీవరెడ్డి వర్ధంతి



**డి. హీరేహళ్ మేజర్ న్యూస్ :** మండలంలో ని సోమ లాపురం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో శుక్రవారం రిటైర్డ్ తెలుగు పండిట్ స్వర్గీయ అరికేరి సంజీవ రెడ్డి గారి 5వ వర్ధంతిని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందు లో భాగంగా ఉన్నత పాఠశాలకు వారి కుటుంబ సభ్యులు బీరువా, మరియు క్రీడాసామాగ్రిని విరాళం అందించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున తదితరులు పాల్గొనడం జరిగింది.

## అహుడా చైర్మన్ టిసి వరుణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ

### అహుడా పరిధిలో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణం అహుడా కార్యాలయంలో గుంతకల్ నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు శ్రీ వాసగిరి మణికంఠ మరియు గుంతకల్ జనసేన నాయకులు అహుడా చైర్మన్ టి.సి వరుణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజే శారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ గారు మాట్లాడుతూ అహుడా పరిధిలో గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించామ న్నారు. ముఖ్యంగా రెండు మున్సిపాలిటీలు కలిగిన గత ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గుంతకల్ నియోజకవర్గం లో (మౌలిక సదుపాయాలు) అర్బన్ డెవలప్మెంట్ కు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిధు లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. దీనికి అహుడా చైర్మన్ టి.సి వరుణ్ సాను కూలంగా స్పందించి కచ్చితంగా పట్టణాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజక వర్గం జనసేన ఇంచార్జ్ కరే గౌడ, మంజునాథ్ గౌడ, జనసేన అనంతపురం నగర అధ్యక్షులు బాబు రావు, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, జనసేన సీనియర్ నాయకులు రంజిత్, కసాపురం సుబ్బయ్య, అమర్, లారెన్స్, విజయ్ కుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలో చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో చలికి ఇబ్బంది పడుతున్న నిరుపేదలను గుర్తించి శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలిపారు. అంజనాద్రి హీరో హొండా బండి యశస్వి ఆర్థిక సహకారంతో పేదలకు దుప్పట్లుతో పాటు ఆహార పొట్లా లు అందించినట్లు వారు వెల్లడించారు. దుప్పటిద్దాం. చలి నుండి రక్షిద్దాం నినాదంతో జరిపిన ఈ కార్యక్రమానికి శ్రీరామ ఫౌండేషన్ అనూష, అంజి, గంగాధరలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా రు. అనంతరం ఆర్థిక సహకారం అందించిన బండి యశస్వి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థ సభ్యులు నాగయ్య,బళ్లారి మారేష్, భర్తీక వన్నూరు స్వామి, బి.సురేష్ పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### తెదేపా మండల కన్వీనర్ ఎన్ విజయ భాస్కర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, సిమెంటు రోడ్డు సకాలంలో పూర్తి చేయాలని తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయభాస్కర్ తెలిపారు. మండల పరిధిలోని షేక్షానిపల్లి గ్రామంలో రూ.10లక్షల ఉపాధి నిధులతో మంజూరైన రోడ్డుకు శుక్రవారం విజయభాస్కర్ ఆధ్వర్యంలో భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. సిమెంటు రోడ్డు ఏర్పాటులో భాగంగా ఉపాధి నిధుల మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు గ్రామస్తుల తరఫున ఎన్. విజయ భాస్కర్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎన్. చలపతి, సురేష్, గొర్ల ఎర్రి స్వామి, నారాయణస్వామి, రెహమాన్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనూష, మహిళా పోలీస్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రావణి, బండారు లీలావతిపై దుష్ప్రచారాలు వెంటనే మానుకోవాలి..

### టిడిపి నాయకులు కృష్ణ, నరసింహ యాదవ్ యాదవ్



**నార్పల, మేజర్ న్యూస్ :** శింగన మల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి పై పనిగట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలని నా ర్పల మండలం సిద్దరాచెర్ల గ్రామా నికి చెందిన టిడిపి నాయకులు కృష్ణ యాదవ్, నరసింహ యాదవ్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలంలోని కనంపల్లి గ్రామంలో నివసిస్తున్న ఒక వివాహిత మహిళ పై ప్రసాద్ చేస్తున్న లైంగిక వేధింపులు భరించలేక, ఆ మహిళ ప్రసాద్ పై పోలీస్ కేసు పెట్టడం జరిగిందని తెలియజేశారు. ప్రసాద్ పై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. అలాంటి సమయంలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పై ఆరోపణలు చేయడం ప్రసాద్‌కు తగదని హెచ్చరిం చారు. మహిళలపై ఎవ్వరైనా దాడులు, లైంగిక వేధింపులు చేస్తే కూటమి ప్రభుత్వం చాలా కఠినంగా శిక్షిస్తున్న విషయం తెల్సిందేనని అన్నారు.ఈ నేపథ్యంలో కేవలం కేసు నుండి తప్పించుకోవడానికి దురుద్దేశ్యంగా ఆరోపణ లు చేసి, ఎమ్మెల్యే బండారు శ్రావణి కి చెడ్డ పేరు తెచ్చే విధంగా చేస్తున్న కనంపల్లి ప్రసాద్ అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.లేదంటే ప్రసాద్ పై అనంతపురం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## దళిత, మైనార్టీ నాయకుల నిరసన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక అంబద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేసిన వివిధ సంఘాల నాయకులు బీఎస్పీ శ్రీరాములు, జామియా మసీదు ముత్తు వల్లి నూరుల్ల, ఇస్సాక్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సలర్ రామ్మూర్తి, ముస్లిం నగారా ఉమర్ ఫరూక్, క్రైస్తవ యువజన సంఘం నాయకులు మనోజ్, శ్యాంబాబు, అబ్రహం, మైనార్టీ యువ నాయకులు జుబెర్ , జాబివుల్లా , దళిత సంఘం నాయకులు కృష్టప్ప, హరి పాల్గొన్నారు.

## నేడు పురంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టిన రోజు వేడుకలలో భాగంగా, ఉదయం 10:00 గంటలకు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ టి యన్ దీపిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున కేక్ కటింగ్ నిర్వహించి అన్నదానం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ( పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రైతు సేవా సిబ్బంది సామర్థ్యం పెంపుపై శిక్షణ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి సామర్థ్యం పెంపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా చిలుమత్తూర్ మండల కేంద్రంలోని స్థానిక ఆర్బీకే కేంద్రంలో శుక్రవారం వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పంటలలో చీడపీడల నివారణ చర్యలు, ఎన్.పి.ఎస్.ఎస్ , సియల్‌యస్ యాప్ గురించి శ్రీ రామసుబ్బయ డాట్ సెంటర్ పుట్టపర్తి పంటలలోని పురుగులు మరియు తెగుళ్ళ యాజమాన్యం గురించి శిక్షణ ఇవ్వడం వివరించడం జరిగింది. సూక్ష్మ నీటిపారుదల (ఏపీఎంఐపి) సుదర్శన్ మాట్లాడుతూ స్ప్రింక్లర్ల పరికరాలు 30 వేల హెక్టార్లు సత్యసాయి జిల్లాకు మంజూరువడం జరిగిందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అధికారి రమణ రెడ్డి, జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడిఏ సనావుల్లా, డివిజన్‌లోని మండల వ్యవసాయ అధికారులు వంశిక్రిష్ణ, ముని క్రిష్ణ, సురేంద్ర నాయక్, శ్రీలత, విజయభారతి, ఎఇఓలు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కారం



చిలమత్తూర్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ గ్రామంలో శుక్రవారం ఆర్డీవో ఆనంద్ కుమార్ అధ్యక్షతన గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామ సభలు ద్వారానే పరిష్కారం చేసుకోవచ్చని, అందుకోసం ప్రభుత్వం 49రకాల వినుతలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా గ్రామసభలను ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు రెవిన్యూ సమస్యలు, ఇతర సమస్యలను కూడా సభలలో పాల్గొని ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ అంజనమ్మ, శంకర్ రెడ్డి, భయపరెడ్డి, అశ్వత్ రెడ్డి, తదితరులు నాయకులు కార్యకర్తలు, రెవిన్యూ అధికారి నేలకోటప్ప, సర్వేయర్ కోదండపాణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు



కదిరి, మేజర్ న్యూస్: ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం ఈనెల 20 నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, కదిరి డిపో సిబ్బంది ఈ విషయం ను ప్రతి వినియోగదారునికి తెలియ జేసి, డోర్ డెలివరీ ను అత్యధిక స్థాయిలో కదిరి డిపో నందు బుక్ చేయుటకు సహకరించి, ప్రయాణికులకు డోర్ డెలివరీ చేసి, వారి ఆదరాభి మానములను పొందాలని శుక్రవారం కదిరి డిపో గ్యారేజి వద్ద గేట్ మీటింగ్ ద్వార డిపో మేనేజర్ బి.మైనోద్దీన్ వివరించారు. ప్రయాణికులు ఇచ్చిన పార్సిల్,కవర్ల ను 24 గంటలలోగా చేర్చుదామని డిఎం తెలిపారు. కార్గో డోర్ డెలివరీ ద్వారా బహుమతులు,గ్రీటింగ్‌లను ఆర్టీసీ కార్గో ద్వార పంచుకోవాలని ప్రయాణికు లను కోరారు. ఈ మాస ప్రారంభోత్సవ సందర్భముగా కదిరి డిపో మాజీ అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ 10 డోర్ డెలివరీలను ఫ్రెండ్స్ ఇంటర్ నెట్ ద్వారా బుక్ చేయిం చారు. ఈ గేట్ మీటింగ్ కార్యక్రమములో ట్రాఫిక్ ఇన్‌చార్జి పెద్దన్న, కార్గో సూపర్వైజరు ఇ.శ్రీనివాసులు, ఎన్.ఎం.యు.ఎ, ఇ.యు జై భీం నాయకులు కదిరి డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.






### కార్పొరేట్ స్కూల్ కాదండోయ్..

# ఆ ప్రభుత్వ పాఠశాలలో చదివితే ర్యాంకులే!!

- కదిరిలో మేటి ప్రభుత్వ స్కూల్ అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు - అంతా ప్రధానోపాధ్యాయులు నాగరాజు కృషియే...
- హరితవనంలా పాఠశాలలో మొక్కలు.. - నాడు 300మంది ఉంటే.. నేడు 1025 మంది విద్యార్థులు

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** మా పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి.. పాఠశాలలో ఈ-టెక్నో విద్య, కంప్యూటర్ స్కిల్స్ నేరుత్పాం.. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల వారు ఊకదంపుడు ఉపన్యాసంతో ఊదరగొడతారు..కానీ ఆ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు అంతా బలాదూర్... వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని హిందూపురం రోడ్డులోని వీవర్స్ కాలనీలో ఉన్న మున్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యాభ్యాసంలో అమోఘంగా రాణిస్తున్నారు. అందుకు కారణం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు కృషియే.. అని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో కార్పొరేట్‌కు తలదన్నే రీతిలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు, అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు బాధ్యతలు చేపట్టక మునుపు ఆ పాఠశాలలో 300 మంది ఉండగా.. నేడు 1025 మంది విద్యార్థులు ఆ పాఠశాలలో చదువుతున్నారంటే ఆ హెచ్‌ఎం ఏ విధంగా కృషి చేస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. ప్రస్తుతం పాఠశాలలో 172 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. 2024-25 పబ్లిక్ పరీక్షల్లో కూడా మళ్లీ ప్రభంజనం ఖాయంగానే కన్పిస్తోంది. పాఠశాల ప్రారంభం కాకనే హెచ్‌ఎం పాఠశాల చేరుకొంటారని.. ప్రభుత్వం వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తుండగా.. ఆ హెచ్‌ఎం పాఠశాల ప్రారంభం నుండే ప్రతి రోజూ స్టడీ అవర్స్ కొనసాగించడంతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు మరింత శ్రద్ధ చూపడం జరుగుతోంది. అలాగే పాఠశాల అదనపు గదుల నిర్మాణంతో పాఠశాలలో కొంత హంగులు నెలకొన్నాయి. పాఠశాల ఆవరణంతా మొక్కలు పెంపకం చేపట్టడంతో నేడు ఆవరణంతా హరితవనంలా దర్శనమిస్తోంది. పాఠశాల హెచ్‌ఎంకు ఉపాధ్యాయులు సైతం సంపూర్ణ సహకారం అందిస్తుండడంతో ఒక్కో విద్యార్థి ఆణిముత్యంతా రూపుదిద్దుకొంటున్నారు. అంతే కాకుండా పాఠశాలలో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరగింది. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తుండడంతో పాటు మినరల్ వాటర్ సౌకర్యం కల్పించారు. ఏ విద్యార్థికి అయినా జ్వరం, జలబు చేసినట్లు హెచ్‌ఎం దృష్టికి వస్తే వెంటనే వారికి అవసరమైన చికిత్సలు కూడా చేయిస్తున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు క్రీడా పోటీలలో రాణిస్తూ పతకాలు పంట సైతం పండించారు. హెచ్‌ఎం నాగరాజు తమ సొంత నిధులు వెచ్చించి పాఠశాల 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఏ విద్యార్థి ఏం చేస్తున్నారో..వారిని గమనిస్తూ నిరంతరం హెచ్‌ఎం పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాల విద్య ఇంతలా రూపు దిద్దుకోవడానికి ఆ హెచ్‌ఎంకు కృషియే కారణం. నేడు ఆ ప్రాంతంలో ఇళ్ల వాసులు వారి పిల్లలను ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడమే తార్కాణంగా ఉంది. హెచ్‌ఎం నాగరాజు కృషిని గుర్తిస్తూ.. మిలిగిన ప్రభుత్వ పాఠశాలలు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యాభ్యాసం కొనసాగించాలని తల్లిదండ్రుల కోరిక.

### పేద పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలన్నదే నా ఆశయం ... హెచ్‌ఎం నాగరాజు



నేడు పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొంటు న్నారని, ఆ విద్యార్థులలో కూడా వారి మేదస్సు కూడా పుష్కలం. అందుకే వారిలోని ప్రతిభ వెలికి తీస్తూ నేడు విద్యను బోధిస్తున్నాం. మా పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించాలన్నదే తన లక్ష్యం. తన పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తే..తనకు సంతృప్తి అని తెలిపారు. మా పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు వారి విధులను చక్కగా నిర్వహిస్తున్నారని వారి కృషి కూడా ఎంతో ఉంది.

# విద్యుత్ శాఖలో కులవివక్ష..

- గ్రేడ్ 2 జేఎల్‌ఎంపై ఏఏఓ అరుణిమ జులుం...
- మానసికంగా కృంగిపోతున్న ఎస్సీ ఉద్యోగులు..
- సస్పెండ్ చేస్తామని అగ్రవర్ణాల బెదిరింపులు..




**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం విద్యుత్ శాఖలో కుల వివక్ష తీవ్రమవుతోంది. సహ ఉద్యోగులను కిందిస్థాయి సిబ్బంది పట్ల ఎంతో మర్యాదపూర్వకంగా మెలగాల్సిన ఉద్యోగులు తమ అహంకార ధోరణితో అసభ్య పదజాలం తో వేధింపులకు పాల్పడుతున్న వైనం సర్వత్ర ఆందోళన కలిగిస్తోంది. అనంతపురం జిల్లా ఏపీ ఎస్పీడీసీఎల్ రాయదుర్గం అరుణిమ వ్యవహారం విద్యుత్ శాఖలో తీవ్ర ఆక్షేపణీయంగా ఉంది. గ్రేడ్ 2 జేఎల్‌ఎంతో సహా ఇతర ఎస్సీ ఉద్యోగుల పట్ల ఆమె వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరమని సహ ఉద్యోగులు సిబ్బంది బాహాటంగానే అంటున్నారు.

అసలు విషయానికొస్తే.. అనంతపురం జిల్లా ఏపీ ఎస్పీడీసీఎల్ రాయదుర్గం ఏ ఏ ఓ అరుణిమ వ్యాఖ్యాలను ఒక గ్రేడ్ 2 జేఎల్‌ఎం ఎస్సీ ఎస్టీ కులస్తులు కాగా కించపరిచి మాట్లాడుతున్న ఎవరు పట్టించుకోని వైనం. మూడు నెలల నుంచి మానసికంగా ఇబ్బంది పడుతూ ఎవరికి చెప్పుకోలేని విధంగా క్రుంగి కృశించి నశించి ఎవరికైనా చెప్తే సస్పెండ్ చేస్తాను అని బెదిరించడం జరిగినది. షెడ్యూల్ క్యాస్ట్ వాళ్లంతా నలిగిపోతున్నారు. ఈ జేఎల్‌ఎం రాయదుర్గంలో పనిచేస్తున్న వ్యక్తి ఒకరోజు రెవెన్యూ కలెక్షన్స్ కి పోగా అక్కడ ఉన్న కన్స్యూమర్ నాకు నేమ్ చేంజ్ కాలేదని నేమ్ చేంజ్ అయినంతవరకు నేను బిల్లు కట్టనని ఈ కన్స్యూమర్, గ్రేడ్ 2 జేఎల్‌ఎం వాగ్వాదం, అప్పుడు గ్రేడ్ 2 జేఎల్‌ఎం ఈఆర్ వో సెక్షన్ లో పనిచేస్తున్న ఒక సీనియర్ అసిస్టెంట్ కి ఫోన్ చేయగా అతను ఏఏవో మేడం నేను లైన్ కలిపి మాట్లాడడం జరిగినది. అప్పుడు గ్రేడ్ 2 జేఎల్‌ఎం కు తిట్టిన తిట్టు తిట్టకుండా కులం పేరుతో దూషించడం జరిగింది. ఆ గ్రేటు జేఎల్‌ఎం మీరు ఈ విధంగా తిట్టొద్దు అండి మేడం నేను ఒక పాస్టర్ ని అని వేడుకున్నా.. వినకుండా ఛీ ఛీ మీ కులం, బతుకులు ఇంతే అంటూ చిందులు తొక్కింది. గతంలో కూడా ఈమె ఈఆర్ ఓ వెస్ట్ లో పని చేస్తున్నప్పుడు ఈమె పైన ఎంక్వయిరీలు చేయడం జరిగినది. చిన్న కులస్తులంటే సరిపోదు. ఈమెపై ఎన్ని ఎంక్వయిరీలు చేసినా కప్పు పుచ్చుకోవడానికి ఈమె మేనమామ అయిన జిల్లా గణాంకల అధికారి ఎస్ ఏఓ ఈమె తప్పులన్నీ ఎత్తిచూపకుండా భద్రపరుస్తుండడం గమనార్హం. ఏ కంప్లైంట్ వచ్చినా నాకు పవర్స్ లేవని ఈ గణాంకల అధికారి చెప్పుకొస్తాడు. మరి పవర్ లేని అధికారిని ఈ జిల్లాలో ఎందుకు పెట్టినట్టు హాస్యాస్పదమైనది. వెంటనే పవర్ లో ఉన్న అధికారిని నియమించాలి. ఇతరు కులాల వారికైతే వారికి ట్రాన్స్ఫర్ వచ్చి రిలీవ్ అయ్యేంతవరకు నిద్రపోడు. మరి ఇతనుకు ఎందుకు ఇంత ప్రేమ వారి కులస్తులపైన. ఈరోజు వరకు కూడా కొంతమంది వారి కులస్తులు మాత్రమే రిలీవ్ కాకుండా ఉన్నారు అనిఉద్యోగుల్లో చర్చ. ఇప్పుడు ఈ గ్రేటు జేఎల్‌ఎం విషయంపై కూడా నాకు పవర్స్ లేవని నిర్లక్ష్యం వహిస్తున్నాడు. ఇప్పుడు ఈ గ్రేటు జేఎల్‌ఎం ఎస్సీ ఎస్టీ అయినందువలన అరుణిమ ఏ ఏవో కించపరిచి మాట్లాడడం అనుచిత వాక్యాలతో దూషించడం తో ఇలాంటి అమాయకులు పొరపాటున జరగడానికి జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. దీనిపైన సిఎండి, సిజిఎమ్, అనంతపురం ఎస్సి, ఈ ఏ ఏ ఓ అరుణిమ పై ఏమి విచారణ జరిపిస్తారో అని వేచి చూడాల్సి ఉంది. త్వరలో బాధితుడు ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి కూడా తీసుకుని వెళ్తాడనిచెప్పడం జరిగినది. త్వరలో ఏ ఏ ఓ అరుణిమ, ఎస్ ఏ ఓ అధికారిపై మరో కోణంలో శీర్షికలో..

# పద్మశాలియ బహుత్తమ సంఘం అభివృద్ధికి కృషిచేస్తాం





**ధర్మవరం మేజర్ న్యూస్:** పద్మశాలియ బహుత్తమ సంఘం అభివృద్ధికి కృషిచేస్తామని ఆ సంఘం ప్రసిడెంట్ పుత్తారుద్రయ్య, వైస్ ప్రసిడెంట్ జింకా నాగభూషణంలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మార్కెండేయ కల్యాణమడపం లో నూతన కార్యవర్గం మొట్టమొదటిసమావేశానికి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నూతన కార్యవర్గ కమిటీలోని ఉపాధ్యక్షులను సహాయ కార్యదర్శులను, ప్రచార కమిటీ సభ్యులను, డైరెక్టర్లతో పాటు సభ్యులను ఎన్నుకోవడంజరిగిందన్నారు. పట్టణంలో పద్మశాలీయ కుల బాందవుల కోసం నూతన కల్యాణమండపం నిర్మించడానికి తమ శాయుశక్తుల కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం కార్యదర్శి మెడికల బాల కుళ్లాయప్ప, కోశాధికారి వడకల భాస్కర్, సహాయ కార్యదర్శులు పోలంకి వెంకటరామయ్య, భూదారపు శ్రీనివాసులు, పోలంకి లక్ష్మీనారాయణ, పద్మశాలీయ కులబాందవులు 250 మంది పాల్గొన్నారు.

# నాణ్యమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలి-ఆర్డీవో




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నాణ్యమైన వస్తు సేవలలు మాత్రమే వినియోగదారులు కొనుగోలు చేయాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం ను ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, వినియోగదారుల సంఘం, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు కలిసి పట్టణములో ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఆర్డిఓ ఆధ్వర్యంలో విద్యార్థులచే, అధ్యాపకులచే, ఉపాధ్యాయులచే వినియోగదారుల ప్రతిజ్ఞను చేయించడం జరిగిందన్నారు. మోసపూరిత ప్రకటనలు ప్రభావితం కారాదని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు పొందాలని, ఎమ్మార్పీ ధర కన్నా అధిక బిల్లు చెల్లించరాదని, కొనుగోలు సమయములో నాణ్యత, పరిమాణం, స్వచ్ఛత కూడిన ధరలు ఉండాలని తెలిపారు. వస్తువు యొక్క కొనుగోలు విషయంలో రాజీ పడకూడదని, కొనుగోలు విషయంలో మోసం జరిగితే అడిగే అధికార హక్కు ఉందని తెలిపారు. అవసరమైతే వినియోగదారుల కమిషన్కు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి లక్ష్మీదేవి, ధర్మవరం తాసిల్దార్ సురేష్ బాబు, వినియోగదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్ ,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున, కరుణాసాగర్, రాజేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కుల్లాయిరెడ్డి,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శైలజ, ఉపాధ్యాయులు వేణుగోపాలాచార్యులు, నౌరా, పట్టణ వినియోగదారుల సంఘం అధ్యక్షులు కుల్లాయప్ప కోశాధికారి రవీంద్ర గౌరవ అధ్యక్షులు గోవిందు సభ్యులు సుభాన్, నారాయణమ్మ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు పంపిణీ

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాలుగు డివిజన్లలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు అందరికీ పనిముట్లను మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతులమీదుగా మాస్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తం నాలుగు డివిజన్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు గతంలో లేకపోవడంతో ఎన్నో ఇక్కట్లను ఎదుర్కొనే వారని, నేడు పనిముట్లు పంపిణీ చేయడం వల్ల మరింత పరిశుభ్రత ఏర్పడుతుందని తెలిపారు. మొత్తం 164 మందికి పనిముట్లు పంపిణీ చేశామని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై పరిష్కా రానికి తాను కృషి చేస్తానని, వారు పని విధానంలో మెరుగు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శాంసన్, కేశవ, మేస్త్రీలు ఆంజనే యులు, పార్థ, నరసింహులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కార్గో డోర్ డెలివరీని మరింత అభివృద్ధి పరచండి

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ సంస్థ ద్వారా ఆర్టీసీ బస్సులలో కార్గో వ్యవస్థ ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చు కున్నదని, ఇందు లో భాగంగానే కార్గో డోర్ డెలివరీ ని మరింత అభివృద్ధి పరచాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా డిపో ఆవరణములో డెలివరీ ప్రచార మాసోత్సవాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్గో వ్యవస్థ వ్యాపారస్తుల వద్ద, ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. కార్గో ద్వారా ఒక కేజీ బరువు నుండి 50 కేజీల వరకు (జీఎస్టి అదనం) డోర్ డెలివరీని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ కూడా ఒక్కొక్కరు మూడు డెలివరీనీ కార్గొ ద్వారా ద్వారా చేయించి కార్గో అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఆర్టీసీ సంస్థకు పరోక్షంగా కార్బో వ్యవస్థ ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ఈ డోర్ డెలివరీ వ్యవస్థను మనతోపాటు మన కుటుంబీకులు, స్నేహితులు, బంధువులు, భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్గో డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుండి జనవరి 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ డోర్ డెలివరీ సౌకర్యం ఆంధ్రప్రదేశ్లో 80 ప్రాంతాలలో కలదని తెలిపారు. 50 కేజీల బరువు వరకు పది కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ సదుపాయం కలదని తెలిపారు. ఆర్టీసీ సంస్థలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లతోపాటు కార్యాలయ సిబ్బంది తాము బస్సు ఎక్కి సర్వీస్ చేసేటప్పుడు దిగి పోయే ప్రయాణికులకు డోర్ డెలివరీ సౌకర్యం గురించి తెలిపి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. మన ధర్మవరం డిపోకు ఇచ్చిన టార్గెట్ ను అందరూ సహాయ సహకారాలు అందించి ఆర్టీసీ సంస్థను అభివృద్ధి బాటలో నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శ్రీరాములు, రామ్మోహన్ రెడ్డి, డిపో మెకానికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 124 పిడిఎఫ్ బియ్యం బస్తాలు స్వాధీనం



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** పేదలకు పంపిణీ చేసే పిడిఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సిఐ కే శ్రీనివాసులు కథనం మేరకు... అనంతపురం ప్రాంతీయనిగా అమలు అధికారి వైబిపిటిఏ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి బత్తలపల్లి మండలం లింగారెడ్డి సమీపంలో ఉన్న శ్రీజ పాల డైరీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రం బంగారంపేటకు 407 వాహనంలో 124 బస్తాలు(62 క్వింటాల) రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వెంటనే జప్తు చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. బియ్యం ఓనరు నార్పలకు చెందిన ఎరికల మహేష్, కొనుగోలుదారుడు నరేష్, సోమందేపల్లి కి చెందిన అశ్వర్థనారాయణ, వాహన డ్రైవర్ బోయ సతీష్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పిడియఫ్ బియ్యంను డీసిటీవో సురేష్ కుమార్, బత్తలపల్లి సివిల్ సప్లై తహసిల్దార్ రామకృష్ణలు ఉన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడం మన బాధ్యత..



**రామగిరి మేజర్ న్యూస్:** మండలం లోని టింబక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో లీగల్ క్యాంపును ఏడు గుర్రాల పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు మహిళా లు మరియు వికలాంగులు పాల్గొనడం జరిగింది .ఈ సమావేశంలో వికలాంగుల చట్టాలు మరియు మేనరిక వివాహాలు వారి పడుతున్న బాధలు గురించి సంఘం పైన అవగాహనా నాటికను చేయడం జరిగింది ఈ సమావేశానికి సుమారు 40 మంది సభ్యులు పాల్గొన్నారు. అలాగే ప్రతిభ సొసైటీ కోఆర్డినేటర్ గణేష్ మరియు మిగిలిన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 22న డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ

**చెన్నే కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** చెన్నేకొత్తపల్లి నేషనల్ హైవే ప్రక్కనగల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏ.పీ.ఎం.ఐ.పీ. ద్వారా90% సబ్సిడీతో 22వ తారీకు ఆదివారం ఉదయం 9.00. గంటలకు 20 ట్రక్కుల డ్రిప్పు మెటీరియల్ రాప్తాడు శాసనసభ్యులుపరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా రామగిరి,చెన్నకొత్తపల్లి ,మరియు కనగానపల్లి ,మండల రైతు సోదరులకు 90 శాతం సబ్సిడీతో ఏ.పీ.ఎం.ఐ.పీ.ద్వారా డ్రిప్పు స్ప్రింక్లర్స్ పరికరములో రైతులకు అందజేయినట్లు ఎంవి రవిశంకర్ తెలిపారు.

## అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు తగదు



**సోమందేపల్లి, మెజర్ న్యూస్ :** మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగాధర్ విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ సాహెబ్ పై కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హితువు పలికారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతోనే రాజకీయ కేంద్ర మంత్రిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాణం హక్కులతో బడుగు బలహీన వర్గాలు ప్రతి ఒక్కరికి అవగాహనతో రాజ్యాంగం నిర్మించి ప్రతి ఒక్కరు సమానులే అని తెలియజేపి హక్కులను ఉపయోగించుకుని విధంగా చైతన్యపరిచిన వ్యక్తి అంబేద్కర్ అని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పార్లమెంట్ సాక్షిగా వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## నసనకోటలో జోరందుకున్న టిడిపి సభ్యత్వ నమోదు



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునితమ్మ , ఆదేశాలు మేరకు, టి డి పి సీనియర్ నాయకులు ధర్మవరపు మురళీ ప్రోత్సాహం తో మండలంలోని నసనకోటలో టిడిపి సభ్యత్వ నమోదు జోరందుకుంది. శుక్రవారం 350 మందికి పైగా టీడీపీ సభ్యత్వాలను చేయించడం జరిగింది. ఇప్పటి వరకు 220 వ బూత్ లో 593 ,221 వ బూత్ లో 365 మంది సబ్యత్వాలు చేయించుకోవడం జరిగింది అని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సభ్యత్వం చేయించుకోవడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మరియు చేయించుటకు ముందుకు వచ్చిన ప్రతి నాయకునికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిల్డ్ అసిస్టెంట్ శంకరప్ప ,కురుబ ఆంజనేయులు , బి. దుర్గప్ప , కె.బి.రామాంజనేయులు కెట. రామ్మోహన్, కెటట బి.లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## దండి మారమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



మడకశిర,, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ప్రసిద్ధి చెందిన దండి మారమ్మ దేవస్థానములోని అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే రాజు శుక్రవారం దర్శించుకున్నారు. తొలుతగా ఆలయ అర్చకులు ఆయనకు పూలమాల వేసి సన్మానించారు. అమ్మవారికి అర్చకులతో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అర్చకులు ఎమ్మెల్యే రాజు కు అందచేశారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా దండి మారెమ్మ అమ్మవారి దేవస్థానంలో నూతనంగా ప్రవేశ తోరణ నిర్మాణం మరియు శాంతి హెూమం కార్యక్రమాలను ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులు, ప్రజలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి..

### – జడ్పిటిసి అనంతరాజు



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయడం జరిగినది కావున మండలంలోని వైసిపి పార్టీ జడ్పిటిసి ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జగనన్న జన్మదిన వేడుకలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను అంటూ తెలియజేసిన బి,అనంతరాజు, రొళ్ల జడ్పిటిసి, రొళ్ల మండల కన్వీనర్, నరసింహారెడ్డి పాల్గొన్నారు

## ఆదమరిస్తే.. అంతే.!

### – భయాందోళనలో విద్యార్థులు



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని ధనాపురం గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దగ్గర ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు పనుల కింద ప్రహరి గోడ నిర్మాణం మంజూరు చేసారు మధ్యలో పనులు ఆగి పోవడంతో ఐదు అడుగులు ఎత్తులో తీగలు వేలాడుతున్నాయనివిద్యుత్ అధికారులకు విన్నవించినప్పటికి ఏ ఒక్కరు స్పందించడం లేదని స్కూల్ టైం లో నిరంతరం చిన్న పిల్లలు ఆడుకోవడం తో పాటు నాలుగు వీధులకు కూడలి గా ఉండటం తో స్కూల్ నుంచి వచ్చే విద్యార్థులకు పోయేటప్పుడు దానిమీద నడుచుకొని పోతుంటే విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . హెడ్మాస్టర్ కుల్లాయప్ప అనేక మార్లు విద్యుత్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించకోవడం లేదంటున్నారు సంబంధిత అధికారులు సమస్యను పరిష్కారం చేసి ప్రమాదం జరగకుండా చూడాలని కోరుతున్నారు

## చెత్త సంపద సృష్టి కేంద్రాలను పరిశీలించిన డివిల్‌పిఓ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శుక్రవారం డివిల్‌పిఓ అంజనప్ప పర్యటించారు. చెత్త సంపద సృష్టి కేంద్రంను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటా చెత్త సేకరించి వాటిని చెత్త సంపద సృష్టి కేంద్రాల్లో వేరు పరిచి.గ్రామాల్లో పరిశుభ్రతకు కృషి చేయాలని అందుకు అధికారులు పర్యవేక్షణ ఉండాలని, ప్రతి నెల సమయానికి గ్రీన్ అంబాసిడర్లకు వేతనం చెల్లించి వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, వర్మీ కంపోస్ట్ విక్రయాలలో నియమాలు అనుసరించాలని, గ్రామాల్లో పరిశుభ్రత ధ్యేయం గా కృషి చేయాలి అన్నారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, సర్పంచ్ పంచరత్నమ్మ, ఈ ఓ ఆర్ డి శకుంతల, కార్య దర్శులు శారదా రెడ్డి, విజయ్, నరసింహులు, నరేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది విశ్వ, గ్రీన్ అంబాసిడర్లు తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో అన్నదానం..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం ఆముదాలగొంది గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం నందు కర్ణాటక రాష్ట్రమైన పావగడ తాలూకా నాగలమడక గ్రామానికి చెందిన మారుతి దంపతులు..వారి కుమారుడు సుధీర్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు బట్టలు పంపిణీ చేసి అనంతరం దంపతులి ద్దరూ స్వయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు పండ్లు స్వీట్లు పంచిపెట్టారు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాతలకు వెంకటేశ్వర వృద్ధాశ్రమ అధ్యక్షుడు, తిమ్మారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి : ఎమ్మెల్యే

**– మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో పర్యటన.**
**– ప్రజా సమస్యలను అడిగితెలుసుకున్న ఎమ్మెస్ రాజు**



మడకశిర,మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అడిగితెలుసుకున్నారు. స్థానిక పట్టణంలోని కోటవీధి మరియు బేగార్లపల్లి వార్డులను ఎమ్మెల్యే రాజు శుక్రవారం పర్యటించారు. వార్డులలో ప్రధానంగా తాగునీటి సమస్య , డ్రైనేజి సమస్య లు ఉన్నాయని అదేవిదంగా కాలనీలలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యే రాజుకు విన్నవించారు. అనంతరం ప్రజల సమస్యలను విన్న ఆయన సమస్యల పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, బలరాం , ఉమాశంకర్,మేఘన రమేష్, మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, తెలుగు యువత తిమ్మరాజు, డీలర్ రవికుమార్ చంద్రశేఖర్ సోము, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం : హెచ్‌వో



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి లావణ్య తెలిపారు. పండ్ల తోటల రైతులు కోత అనంతరం క్లీనింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ చేసుకోవడానికి ప్యాక్ హౌస్ నిర్మానికి 2 లక్షల రూపాయలు, నీటి వనరుల పథకం ద్వారా ఫారం పాండ్ 20లి20లి3 మీటర్లు నిర్మాణానికి 75000 రూపాయలు, కమ్యూ నిటీ ఫారం పాండ్ 100లి100లి3 మీటర్లు నిర్మాణానికి 20 లక్షల రాయితీ అందిస్తార న్నారు. నాణ్యమైన ఉద్యాన పంటలు పండించడానికి పాలీ హౌస్ నిర్మాణానికి ఎకరానికి 16.88 లక్షలు, షేడ్ నెట్ నిర్మాణానికి.14.20 లక్షలు, కలెక్షన్ సెంటర్ నిర్మాణానికి వ్యక్తిగత రైతులకు 40 శాతం రాయితీతో (గరిష్టంగా 6 లక్షలు), సోలార్ కోల్డ్ రూమ్ నిర్మాణానికి వ్యక్తిగత రైతులకు 35 శాతం ( గరిష్టంగా 4.37 లక్షలు), శీతల గిడ్డంగులు 35శాతం రాయితీతో ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందజేస్తుందని తెలిపారు. అంతేకాకుండా కొత్తగా పెట్టిన పండ్ల తోటలకు( మామిడి, దానిమ్మ, చీని, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, సీతాఫలం, జామ, అంజూర) మూడేళ్ళ వరకు నిర్వహణ రాయితీ ఇవ్వబడునని వివరాలకు సమీప రైతు సేవ కేంద్రం లేదా ఉద్యాన శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అంగన్వాడిలకు సౌకర్యాల కల్పన



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని దొన్నికోట పంచాయతీలోని పరిధిలోని గ్రామాల లో అంగన్వాడి పాఠశాలల లో మౌలిక సదుపాయాలు కల్పించడం తోపాటు నూతనంగా మరుగుదొడ్లు నీటి కుళాయిలు ఏర్పాటు పైప్ లైన్లు ఇతర సౌకర్యాలను కల్పించినట్లు దొన్నికోట సర్పంచ్ రాగినేని సరస్వతి నాగరాజు నాయుడులు తెలిపారు. దీంతో అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆయాలు సంతోషం వ్యక్తం చేశారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలో గల ఎం,రాయపురం,ఆర్ గొల్లహట్టి, గ్రామాలలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంఈఓ శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ తనిఖీలలో..విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల ప్రతిభ హెూల్ స్టిక్ కార్డులు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకుని అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంఈఓ శ్రీధర్.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు తరలిరండి

### – వైస్సార్సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప.



మడకశిర, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి , వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పట్ట ణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద నిర్వహిస్తామని నియో జక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తెలిపారు.ఈ వేడుకలకు మండల పరిధిలో ఉన్న వైస్సార్సీపీ నాయకులు,, ఎంపీపీలు, మాజీ ఎంపిపిలు, మున్సిప ల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు , కౌన్సిలర్లు, సర్పంచులు , ఎంపీటీసీ సభ్యులు ,మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు , మాజీ సింగిల్ విండో అధ్యక్షులు , పార్టీ మండల కమిటీ సభ్యులు, వివిధ విభాగాల సభ్యులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు,వైయస్సార్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వేడుకలకు హాజరు కావాలని నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తెలిపారు.

# సత్ గాడ్గే బాబా వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

### – ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛ భారత్ కోసం పరితపించిన సత్ గాడ్గే బాబా వర్ధంతిని నగర శివారులోని చాకలి ఐలమ్మ కాలనీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాడ్గే బాబా చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ గాడ్గే బాబా మహారాష్ట్రలో జన్మించారన్నారు. పేదల సమస్యల పట్ల పోరాడే వ్యక్తి అని కొనియాడారు. అప్పట్లోనే శ్రమదానం చేసి పరిశుభ్రత కోసం తపించాడని , భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ గాడ్గే బాబాని అభినందించడం జరిగిందన్నారు . అలాంటి మహనీయులని కేంద్ర ప్రభుత్వం వర్ధంతి, జయంతి నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప, ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శిలు సంజీవులు, లక్ష్మీనారాయణ, చేతి వృత్తి దారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ చేతి వృత్తిదారుల సమాఖ్య నగర కార్యదర్శి వీరాంజి లక్ష్మీదేవి, వీర నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ – 2024





**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలోని ఫరేడ్ మైదానంలో మూడు రోజుల నుంచి జరిగిన పోలీస్ వార్షిక క్రీడా పోటీలు నేటితో ముగిసాయి. ఇందులో నేడు క్రీడా పోటీల్లో జిల్లా ఎస్పి కూడా క్రీడల్లో పాల్గొనడం జరిగింది. ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి టగ్గాఫర్ ఆడారు. ఇందులో జిల్లా ఎస్పి జట్టు, ఏఎస్పి ఇరు జట్లు హెూరా హెూరీగా తలపడ్డారు. ఇందులో ఎస్పీ జట్టు విజయం సాధించింది జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు విధులలో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రాణాలు కూడా పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నామని, పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కూడా మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కల్గిస్తాయని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న అభిప్రాయపడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ఎస్పీ వి.రత్న ఆధ్వర్యంలో అన్ని సబ్ డివిజన్లోని పోలీసు క్రీడాకారుల వార్షిక క్రీడా పోటీలను గత 3 రోజులుగా స్థానిక పరేడ్ మైదానంలో నిర్వహించారు. శుక్రవారంతో పోటీలు ముగియడంతో బహుమతుల ప్రధాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పోలీసులు నిత్యం విధులలో ఎంతో ఒత్తిడికి గురవుతుంటారని అయితే క్రీడలు వ్యాయామం వల్ల ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇదొక మంచి పరిణామన్నారు. గెలుపోటములు సమానంగా తీసుకోవాలని తెలియజేశారు. సిబ్బందికి ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఎంతో మానసికోల్లాసాన్ని ఇస్తుందన్నారు. హెూదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుందన్నారు. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. దీనివల్ల సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుందనీ ఎస్పీ తెలిపారు. పోలీసు శాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యన్నారు. సిబ్బంది ఆరోగ్యానికి ఇవి కొలమానం కావాలి. వచ్చే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కు మరింత మెరుగైన ఆరోగ్యంతో పాల్గొనేలా సిద్ధం చేసుకోవాలి. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు అని సూచించారు. ఇదే ఉత్సాహంతో 2025 లో మరింత ముందుకు వెళ్లాలని ఎస్పీ సూచించారు. ఈ క్రీడా పోటీలను మూడు రోజులపాటు సమర్థవంతంగా విజయవంతం చేసినందుకు అన్ని విభాగాల పోలీస్ అధికారులకు సిబ్బందికి మీడియా ప్రతినిధులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్ మీ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు మెడల్స్, సర్టిఫికెట్లు, షీల్డ్స్ ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఏఆర్డిఎస్ పి శ్రీనివాసులు, డీఎస్పీలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## కురుబ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి

### – పది సంవత్సరాల శ్రమకు తగిన ఫలితం

### – నూతన కమిటీతో సంఘం మరింత బలోపేతం అధ్యక్షుడు తుప్పటి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** కురుబలంతా ఐక్యంగా ఉండాలని తపన పడిన 10 సంవత్సరాల శ్రమకు తగిన ఫలితం లభించింది. శుక్రవారం కురుబ సంఘంలో ఏర్పాటైన నూతన కమిటీ లో కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామ నివాసి అయినా దాసరి శ్రీనివాసులకు జిల్లా ఉపాధ్యక్ష పదవి వరించింది. ఈ నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాగేంద్ర, రాష్ట్ర ప్రచార కార్యదర్శి విఠల్ గౌడ్, నరేష్ వీరేష్ తదితరులు నూతన కమిటీ సభ్యులను జిల్లా కురవ సంఘం లోకి ఆహ్వానించారు. దాసరికి బీసీ సంఘాలలో పనిచేసిన అనుభవం, జిల్లా నలుమూలల పలువురితో ఉన్న పరిచయాలు, కులస్తులను చైతన్య పరిచే ప్రతిమ, కులాభివృద్ధికి ఆయనకున్న తపన వేరసి ఆయనకు ఈ పదవి వరించడం పట్ల పలువురు కురుబ కులస్తులు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఉన్న కురుబ కులస్తులందరినీ ఐక్యం చేసి వారిలో చైతన్యం నింపి, రాజకీయంగా ఆర్థికంగా సామాజికపరంగా ఎదిగేందుకు సంఘం తరపున తన వంతు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు నూతన కమిటీ సభ్యులు, కురుబ సంఘం జిల్లాలోని ప్రముఖులు హాజరయ్యారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** చోళ సముద్రం గ్రామ పంచాయతీ రచ్చకట్ట వద్ద రెవిన్యూ సదస్సు మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా సర్వేకు 03 దరఖాస్తులు, క్యాస్ట్ సర్టిఫికెట్ కొరకు 15దరఖాస్తులు, ఇన్కమ్ సర్టిఫికెట్ కొరకు 10 దరఖాస్తులు, బరియల్ గ్రౌండ్ సర్వే 01 దరఖాస్తు, పట్టా పట్టాదారు పాస్ బుక్ ఇష్యూ 15 దరఖాస్తులు, అసైన్డ్ భూములు మంజూరు చేయాలని 03 దరఖాస్తులు, రీప్లేస్మెంట్ ఆఫ్ పిపిబి కొరకు 03 వినతులు మొత్తం మీద 50దరఖాస్తుల అందినట్లు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల, మాజీ టిడిపి కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బి వెంకటేష్, జయచంద్ర, చెన్నారెడ్డి, లక్ష్మిరెడ్డి, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## అగళిలో దుకాణాలకు స్మార్ట్ మీటర్లు




అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి మెయిన్ బజార్లోని దుకాణాలకు ఆదానీ సంస్థ వారు రెండు రోజులుగా ప్రతి దుకాణానికి తమ సిబ్బందితో వెళ్లి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగుస్తున్నారు. అయితే ఇదివరకే ఉన్న మీటర్లను వెనక్కి తీసుకొని ఉచితంగా వినియోగదారుల నుంచి ఎలాంటి డబ్బులు తీసుకోకుండా కొత్త స్మార్ట్ మీటర్లను బిగుస్తున్నారు. స్మార్ట్ మీటర్లను అందుబాటులోకి తీసుకు వచ్చిన తర్వాత ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని బ్యాలెన్స్ పూర్తికాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ఇప్పటివరకు ప్రతి నెల విద్యుత్ సిబ్బంది మీటర్ రీడింగ్ తీసిన తర్వాత పక్షం రోజుల్లో బిల్లు చెల్లించే వెసులుబాటు ఉండేది. భవిష్యత్తులో వినియోగదారులు ముందుగానే కార్డు ద్వారా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. వినియోగించిన విద్యుత్ కు సరిపడా డబ్బులు అయిపోతే వెంటనే రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా మానిటరింగ్ కేంద్రానికి మీటర్ రీడింగ్ చేరుతుంది. ఎన్ని యూనిట్లు వాడారు,ఎంత బిల్లు చెల్లించాలి అన్న వివరాలు సంబంధిత వినియోగదారునికి మొబైల్ ఫోన్ కు మెసేజ్ ద్వారా తెలియపరుస్తారు. ప్రస్తుతం దుకాణాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, తాగునీటి పథకాలు, వీధి దీపాలకు స్మార్ట్ మీటర్లను బిగిస్తారు. అనంతరం రెండో దశలో గృహ వినియోగ విద్యుత్ కనెక్షన్లకు కూడా స్మార్ట్ మీటర్లను బిగిస్తారు. అనంతరం విద్యుత్ బిల్లుల చెల్లింపును మొబైల్ ఫోన్ల తరహాలో ప్రీ పెయిడ్ రీఛార్జిని అమలు చేస్తారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్మార్ట్ మీటర్లను బిగించడంపై మండల ప్రజలు సర్వత్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత విద్యుత్ ను దశలవారీగా తొలగించడానికే ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకువచ్చారని మండల ప్రజలు వాపోతున్నారు.

## గర్భిణులకు అన్నదానం చేయడం పూర్వజన్మ పుణ్యం

### – లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ శుక్రవారం దాదాపు 75 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం శ్రీ రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్తులకు గర్భిణిలకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, గర్భవతులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులుగా జమ్మానిపల్లి నరసింహామూర్తి



**మడకశిర, మేజర్ న్యూస్ :** సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల కమిటీని రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ అధిష్టానం గురువారం ఉత్తర్వు లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామానికి చెందిన నరసింహ మూర్తి ని ఎంపిక చేయడం పట్ల మండల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పదవి కి నియమించినందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి , జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ అదేవిధంగా నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలని జిల్లా వైస్సార్సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి తెలిపారు.

# కారణజన్ముడు జననేత జగనన్న

**-జిల్లా, నియోజకవర్గ జన సమీకరణతో ముందస్తు జన్మదిన వేడుకలు**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ ఆద్వర్యంలో నియోజకవర్గంలో మంద`ేపల్లి మండల కేంద్రంలో ఘనంగా మాజీ సీఎం కారణజన్ముడు జననేత జగనన్న కు భారీ జన సమీకరణతో ముందస్తు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద భారీ జనసంద్రం నడుమ జగనన్న చిత్రపటానికి పాల అభిషేకం చేసి కేక్ కట్ చేసి జగనన్నకు అడ్వాన్స్ హ్యాపిభర్తడే అంటూ శుభాకాంక్షలు తెలిపిన ఉషాశ్రీచరణ్ నియోజకవర్గ ముఖ్య నాయకులు అభిమానుల పెద్ద ఎత్తున పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రదాత, అభివృద్ధి లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం, ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, రైతుల పక్షపాతి, ప్రతి ఇంటిలోనూ పెద్ద కొడుకుగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు నవరత్నాలతో నాయకుల కార్యకర్తలు అభిమానులు ప్రజల మనసులు దోచిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమని ముందస్తుగా ఈ వేడుకలు నిర్వహించుకొని నేడు ప్రతి మండలంలోని గ్రామాలలో కూడా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోబోతున్నామని తెలియజేశారు. రాబోయే కాలం జగనన్నదేనని ఏ ఒక్కరు కూడా కూటమి నాయకులకు గాని ప్రస్తుత ప్రభుత్వం దౌర్జన్యాలకు భయపడొద్దు అంటూ అండగా తోడుగా నేనున్నానంటూ జగనన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కంకణ బదులుగా నిలవాలని సూచించారు. నాగిని నాయన చెరువు సర్పంచ్ అంజి నాయక్ 30 కేజీల కేక్ ఏర్పాటు చేయడం సంతోషదాయకముని మండల వ్యాప్తంగా జన సమీకరణం చేసిన రమాకాంత్ రెడ్డి సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్, వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, రుద్దం మండల నాయకులు జడ్పిటిసి పద్మకులప్ప ,మండల కన్వీనర్ తిమ్మప్ప, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సి నారాయణ రెడ్డి, తదితరులు పెనుకొండ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ రెడ్డి, అమర్నాథ్, గోపాల్ రెడ్డి, రాజగోపాల్ తదితరులు పరిగి మండలం కన్వీనర్ ముఖ్య నాయకులు గోరంట్ల మండలం ముఖ్య నాయకులు తదితరులు సోమందేపల్లి సీనియర్ నాయకులు ఎస్ రమాకాంత్ రెడ్డి, జెడ్పిటిసి డిసి అశోక్, మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టౌన్ ఉపాధ్యక్షులు మంజు నాథ్, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వేలాదిమంది పాల్గొన్నారు.

# దాత డోల రాజారెడ్డికి ఘనంగా సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల శిరిడి సాయిబాబా దేవాలయంలో గత కొన్ని రోజులుగా మాల ధారణ వేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని డోలా రాజారెడ్డి చేపట్టడం జరిగింది. ప్రతిరోజు 500 మందికి పైగా మాల ధారణ భక్తాదులు బిక్ష చేసి ఆశీస్సులను అందిస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నదాత సుఖీభవ అని డోలా రాజారెడ్డిని ఆశీస్సులను ఇస్తున్నారు. దాత అయిన డోలా రాజారెడ్డి అయ్యప్ప, శివ మాల ధారణ భక్తాదులకు అనునిత్యం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఒక వరంగా భక్తాదుల కుమారింది. మాల ధారణ భక్తాదులు మాట్లాడుతూ ఇటువంటి దాత వందలాది మందికి అన్నదానం చేయడం భగవంతుని సేవతో సమానమని కొనియాడారు. షిరిడి సాయిబాబా సిబ్బందికి దాత చేతులమీదుగా ఘన సన్మాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అదేవిధంగా దాత డోలా రాజారెడ్డి దంపతులను బాబా ఆలయ కమిటీ వారు, యోగా గురువు నారా యణరెడ్డి, వారి శిష్యులతో కలిపి ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చిన వారం దరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ అన్న దాన కార్యక్రమం ఈ నెల 21వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యోగ గురువు, శిష్యులు, మాల ధారణ భక్తాదులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్లు కావాలి..

**- పీ.హెచ్.సీలకు రావాలి'**
**ముక్తకంఠంతో నినదించిన రాకెట్ల పీహెచ్‌సీ సిబ్బంది**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అన్ని విధాలుగా ఆయువుపట్టుగా వున్నా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను (ఎంపిహెచ్ఎ-ఎంఎఎల్ఇ) తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని వైద్య ఉద్యోగులందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. పీ.హెచ్.సీ ఆవరణలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో 'వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్లు కావాలి, పీ.హెచ్.సీ లకు రావాలి అనే నినాదంతో జరిగిన కార్యక్రమంలో వైద్య ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ పీ.హెచ్.సీ డాక్టర్స్ అసోసియేషన్ మద్దతుతో వైద్య ఉద్యోగులందరి సంయుక్త సహకారంతో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ, కోవిడ్ వంటి ప్రళయంలో ప్రాణాలకు తెగించి సేవలు చేయండం లోనూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా తక్షణ సేవల్లోను, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులోనూ హెల్త్ అసిస్టెంట్ల పాత్ర ప్రధానమైందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసమే కాకుండా అందరికీ ఆరోగ్యాన్ని అందించే ప్రాథమిక వైద్యాలయాల్లో అన్ని విధాల సహాయకులుగా హెల్త్ అసిస్టెంట్లు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. ఇలా ఎన్నో విధాలుగా గ్రామీణ స్థాయిలో ఆరోగ్యరంగానికి మూల స్థంభాలైన హెల్త్ అసిస్టెంట్లను కోర్టు ఆదేశాల సాకుతో ఒక్కసారిగా గొంతు కోసి ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి పీకేసి నట్టేట ముంచేయడం తీవ్ర అన్యాయమన్నారు. ఇరవై రెండేళ్ల పాటు సుధీర్ఘ సర్వీస్ చేసి 50 ఏళ్ళు దాటిన వయస్సు లో ఉద్యోగం నుంచి బయటకు గెంటెస్తే ఆ ఉద్యోగులపై ఆధారపడ్డ కుటుంబాలు బ్రతికేదెలా.. ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేదని బాధిత హెల్త్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో కన్నీరు మున్నీరవ్వడం పట్ల వైద్య ఉద్యోగులందరూ తీవ్రంగా స్పందించారు. తక్షణమే ప్రభుత్వం కలగజేసుకుని తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు పీ.హెచ్.సి ల నుంచి మెయిల్ ద్వారా సమాచారంతో ఉద్యోగులందరూ కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పావని, సిహెచ్ఓ నాగ రంగయ్య, యుడిసి మౌనిక, ఎంపిహెచ్ఎ శేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్తర్ రాణి, స్టాఫ్ నర్స్ కుమారి బాయి, ఫార్మసిస్ట్ మంగమ్మ, ఆషా కార్యకర్తలు సరస్వతి, శాంత బాయి పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా ఎస్ రమాకాంత్ రెడ్డి ఎన్నిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కుమారుడు ఎస్ రమాకాంత్ రెడ్డి సత్యసాయి జిల్లా వైయస్సార్ పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం సంతోషదాయకమని పలువురు పార్టీ అభిమానులు వ్యక్తిగత అభిమానులు మేజర్ న్యూస్ తో వ్యక్త పరిచారు. తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అదేవిధంగా గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధికి కష్టపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్నికకు కృషి చేసిన జిల్లా నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ ఐక్యతకు పార్టీ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా పనిచేస్తానని తెలియజేశారు.

# గర్భిణులు ఆరోగ్యం కాపాడుకోవాలి

**- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు ఆరోగ్యమును కాపాడుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని శివానగర్లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు బండ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విరాళమును జూటూరు సత్యనారాయణ సహకరించడం జరిగిందన్నారు. అనంత రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తోపాటు తగిన టీకాలు కూడా వేయించుకోవాలని తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా గర్భిణీ స్త్రీలకు సహాయ సహకారాలను అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, చైర్మన్ నారాయణమూర్తి, కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్ సభ్యులు రామకృష్ణ, జగ్గా నాగరాజు, జింక చిన్నప్ప, ఏఎన్ఎం పుష్పలత, నారాయణమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి



**కూడేరు, మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఉభయ సభలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచిన అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని తక్షణమే అతనిని మంత్రి పదవి నుండి తొలగించాలని స్థానిక ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును పార్లమెంటులో భారత రాజ్యాంగం ప్రకారం ప్రజల చేత ఎన్నుకోబడిన గౌరవ పార్లమెంటు సభ్యులు పార్లమెంట్ భవనం సాక్షిగా సమావేశంలో మంత్రి హెూదాలో ఉన్నటువంటి అమిత్ షా అంబేద్కర్ పేరును పదే పదే ఎందుకు ఉచ్చరిస్తారని అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుని స్మరిస్తే పుణ్యం కలుగుతుందని వ్యంగ్యంగా మాట్లాడడం చూస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వ నిజస్వరూపం బయటపడిందని తెలిసిందన్నారు. భారతదేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని రచించిన భారత రాజ్యాంగ సృష్టికర్తను ఐక్యరాజ్యసమితిలో విగ్రహాన్నే ప్రతిష్టించారు అలాంటి వ్యక్తిని కించపరిచే విధంగా మాట్లాడటం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామని ఇందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే దేశ ప్రజలకు అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు, రామాంజనేయులు, వీరా, రమణ, పరమేష్, విహెచ్పిఎస్ కలగళ్ల ముత్యాలు, పెన్నోబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# శకుంతలమ్మ మరణం కార్మిక, మహిళా లోకానికి తీరనిలోటు

## – సంస్మరణ సభలో నేతలు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏఐటియుసి మాజీ జిల్లా అధ్యక్షులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షురాలు డి. శకుంతలమ్మ మృతి కార్మిక, మహిళా లోకానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పేర్కొన్నారు. శకుంతలమ్మ సంస్మరణ సభ శుక్రవారం స్థానిక ఎన్జీవో హోమ్ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ల అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా నాయకులు శకుంతలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ముప్పాళ్ల నాగేశ్వరరావు, జగదీష్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పీడిత ప్రజల కోసం పార్టీలో వివిధ బాధ్యతలు తీసుకొని నిర్విరామంగా అలుపెరుగని పోరాటం చేసిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకురాలు శకుంతలమ్మ అని కొనియాడారు. నిజాయితీ, నిబద్ధత లతో పార్టీ క్రమశిక్షణ తో ముందుకు నడుస్తూ కార్యకర్తలను ఆప్యాయంగా శకుంతలమ్మ పలకరించేవారన్నారు. ఎగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించినా పేద ప్రజల పట్ల ప్రేమ,వాత్సల్యం కలిగిన ఆమె నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,కార్మికులకు కనీస వేతనాలు, పని భద్రత కల్పించాలని జరిగిన ఉద్యమాల్లో అగ్ర భాగాన నిలిచారన్నారు. ఆమె భర్త బ్యాంకు ఉద్యోగుల ప్రముఖ నాయకులు ఋషేంద్ర బాబు అడుగుజాడల్లో పార్టీ సిద్ధాంతం లో భాగమైన గతి తార్కిక భౌతిక వాదాన్ని దృఢంగా విశ్వసించిన నాస్తికురాలు శకుంతలమ్మ అన్నారు. సిపిఐ అనంతపురము,సత్య సాయి జిల్లాల కార్యదర్శులు జాఫర్,వేమయ్య లు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం, మహిళలపై అకృత్యాలు, అరాచలకు వ్యతిరేకంగా, మహిళా చట్టాల అమలుకోసం సమున్నత పోరాటాలు శకుంతలమ్మ నిర్మించారన్నారు, మహిళా ఉద్యమాల్లో హుందాగా వ్యవహరించడం ఆమె నైజమన్నారు, పార్టీ అభివృద్ధి,విస్తరణ గురించి తపన పడేవారు శకుంతలమ్మ అన్నారు. శకుంతలమ్మ మరణం మహిళా సమాఖ్య ,కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు.ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి,మల్లికార్జున,వ్య.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి,సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, అనంతపురము నగర సహాయ కార్యదర్శి రమణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్ళాయ్ స్వామి, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి, ఏఐఎస్ఎఫ్ మహిళా సమాఖ్య మాజీ నాయకులు కమరబేగం,వైసిపి నాయకులు కెవి రమణ,గిరిజన సమాఖ్య నాయకులు వైయల్ రామాంజినేయులు,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్,ఇన్సాఫ్ జిల్లా నాయకులు అల్లీపీరా, పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం వైద్యాధికారి శివానంద మరియు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీవుల్లా ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఎమ్. ఎల్. హెచ్ పి, ఆశలకు సీజనల్ వ్యాధులు మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించడం వలన మలేరియా, డెంగీ, చీకున్ గన్య మరియు సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా నియంత్రణ చేయవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలకు దోమతెరలు వాడుట గురించి, వారానికి ఒకసారి ఇంటిలోని నిలువ నీటి పాత్రలను శుభ్రం చేసి కొత్తగా నీరు పట్టడం వలన దోమల లార్వాలను అరికట్టి తద్వారా దోమల పెరుగుదలను నియంత్రించ వచ్చని తెలిపారు. పగిలిన సీసాలలో, చిప్పలలో, విరిగిపోయిన ప్లాస్టిక్ వస్తువులలో, ఓవర్ ఎడ్ ట్యాంకులలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త లు తీసుకొనవలయు నని తెలిపారు. సిబ్బందితో కలిసి గ్రామంలో ఫ్రైడేడ్రైడే కార్యక్రమంర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శివనంద మాట్లాడుతూ జికా వైరల్ వ్యాది ఏడిస్ దోమవలన మరియు వ్యాధిగ్రాస్తులతో సంపర్కం, రక్త మార్పిడి ద్వారా వ్యాపించు నని తెలిపారు.

ఈ వ్యాధి గురించి ప్రజలేవరు భయపడాల్సిన అవసరం లేదని, దోమలు కుట్టకుండ తగు జాగ్రత్త లు తీసుకొనవలయు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి , పి హెచ్ ఎన్ లక్ష్మిదేవి, సూపర్ వైసర్ నరసారెడ్డి, ఆరోగ్య కార్యకర్త, రాజు, ల్యాబ్ టెక్ నీషియన్ భూషణ్ నాయక్ ఏఎన్ఎం లు, ఎం ఎల్ హెచ్ పిలు ఆశ లు పాల్గొన్నారు.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం




నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో రఘునాథ్ గుప్త నేతృత్వంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. అన్ని శాఖల అధికారులు. ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. శాఖల వారీగా ప్రభుత్వం నుంచి అందిసున్న పథకాలను శాఖ అధికారులు క్లుప్తంగా వివరించారు. ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కు కృషి చేయడమే మన ముఖ్య ఉద్దేశమన్నారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడం. వారి సమస్యలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గ్రామాల్లో నిత్యావసర సమస్యలతో పాటు పనుల రూపకల్పన, గుర్తింపు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయమై ముందుకు సాగాలన్నారు. పలు శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను సమగ్రంగా వివరించారు. డ్వాక్రా సంఘాలు తలమర్లవాళ్ల పల్లి గ్రామంలో రుణాల మంజూరులో అలసత్వంగా ప్రదర్శిస్తున్నారని, ఒక సంఘం వారు అప్పు చెల్లించలేదని గ్రామంలో మిగతా వారికి రుణాలు మంజూరు ఆపడం ఎంతవరకు పద్ధతని ఏపియం రమణప్పను ప్రశ్నించారు. పశు సంవర్ధక శాఖ గ్రామ స్థాయి సిబ్బంది నిర్లక్ష్య ధోరణి పై ఎంపీటీసీ నరసింహారెడ్డి మండల పశు వైద్యాధికారి మల్లికార్జున కు ఫిర్యాదు చేశారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వైస్ ఎంపీపీ నారాయణ స్వామి ఏపీఎస్ఆర్టీసీ అధికారులను కోరారు. నోషనల్ ఖాతా, అడంగల్ కరెక్షన్ లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యను పరిష్క రించాలని డిప్యూటీ తాసిల్దార్ కు ఎంపీటీసీ నరసింహారెడ్డి ఫిర్యాదు చేశారు. సమస్యలపై ప్రశ్నోత్తరా లతో సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. ప్రజా ప్రతి నిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సిద్దాపురం కు చెందిన ఎస్ కే బి ట్రావెల్స్ అధినేత మాలికా ఉమేష్ గౌడ్ కుమారుడు సందీప్ గౌడ్ వివాహానికి రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరై , నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో బళ్ళారి రూరల్ ఎమ్మెల్యే భరత్ రెడ్డి, మాజీ, వైసీపీ నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి , వన్నూరు స్వామి, శ్రీనివాస్ రెడ్డి, మర్రి స్వామి, మల్లికార్జున పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :అనంతపురము నగర శివారులోని నందమూరి నగర్ కల్వరి రివైవల్ చర్చిలో స్థానిక సంఘ కాపరి రెవ యం జహంగీర్ జాషువ అధ్యక్షతన ముందస్తుగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కూడికకు ముఖ్యఅతిథిగా, ముఖ్య ప్రసంగికులుగా అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు హాజరై ప్రసంగించారు.దేవుడు మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపారని తెలిపారు. అపవాది క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమయ్యారని తెలియజేశారు. మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయారని, దేవుడు మనలను నాశీర్వదించుటకు తన కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపారని బోధించారు.తర్వాత సండే స్కూల్ పిల్లలు యాక్షన్ సాంగ్స్ , స్కిట్స్ ద్వారా దేవుని నామాన్ని ఘనపరిచారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రూఫస్ కుమార్, పాస్టర్ లాబాను, సుధాకర్, పాస్టర్ సుధాకర్ రెడ్డి ,పాస్టర్ మల్లికార్జున పాల్, కల్వరి రివైవల్ ప్రార్థన మందిర సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం చర్చిలో క్రైస్తవులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి సామగ్రి వితరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని ఎం. కొత్తపల్లి బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయానికి శుక్రవారం పలువురు వంట సామాగ్రి అందజేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు, గురు స్వామి పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. అమడగూరు మండలం మహమ్మదాబాద్ రాము ఆలయానికి అలంకరణ విద్యుత్ దీపాలు అందించినట్లు తెలిపారు. ఒడి చెరువు అంబేద్కర్ కాలనీకి చెందిన అయ్యప్ప (నర్సింహులు) నీళ్ల డ్రమ్, కదిరికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ రాంబాబు వంట సామాగ్రి అందించి నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు ఆంజనేయులు నాయుడు తెలిపారు.

# టీడీపీ కార్యకర్త రమేష్ తల్లి మృతి

## – నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని గౌనుపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త రమేష్ తల్లి కిష్టమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి, భౌతిక గాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, టిడిపి నాయకులు శివారెడ్డి, అంజనప్ప, గొల్లపల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు , ప్రసాద్ , గోపి , పిఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు





## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వీల్ చైర్ల వితరణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగుల సహాయార్థం సిటిజన్ ఫోరం అధ్యక్షులు ఎల్.రామిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50,000 విలువ గల 6 వీల్ చైర్స్ ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వితరణ చేశారు. సిటిజన్ ఫోరం అధ్యక్షులు ఎల్. రామిరెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది రోగులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స కోసం వస్తూ ఉన్నారు, వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా 6 వీల్ చైర్ లో ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు మరియు ఆర్ఎంఓ డాక్టర్ జి. హేమలత సిటిజన్ ఫోరం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు హరిచంద్ర రామ, ఎస్.ఆర్. నాగభూషణ్, కిషోర్, బషీర్, వేలూరి వెంకన్న, పి. శివారెడ్డి, కె.చిన్నపరెడ్డి, కె.ఇబ్రహీం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణిపై వచ్చిన ఆరోపణలని ఖండించిన టిడిపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పై వస్తున్న ఆరోపణలను శింగనమల మండల టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు.శింగనమల రామాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం అనంతపురం నగరంలోని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి శ్రావణి శ్రీ నివాసం వద్ద కొంతమంది ఉద్దేశంగా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వారిపై నిందనలు వేయడం సరికాదన్నారు.శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పైన మరియు టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలవతి పైన ఆరోపణలు చేయడం సరికాదని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అన్ని విధాల ఆదుకోవడంలో ముందు ఉంటున్న ఎమ్మెల్యే పై కొందరు కావాలనే ఉద్దేశంగా అసత్య ఆరోపణలు చేయడం సరికాదని హెచ్చరించారు.సోషల్ మీడియాలో వైరల్ చేయడానికి కొంతమంది మాట్లాడిన వీడియోలు ప్రతిపక్ష పార్టీలతో వారితో సోషల్ మీడియాలో సెండ్ చేయడం మంచిపద్ధతి కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్, డైరెక్టర్ ఎం ఆదినారాయణ,సీనియర్ నాయకులు సి.వెంకటేష్, పెద్ద నాగముని, ఆయకట్టు ప్రెసిడెంట్ గార్లదిన్నె సత్యనారాయణ, మాసూల చంద్ర,గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, శంకర్ నారాయణ, డీలర్ మసూద్ వలి, సత్యనారాయణ,స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్, సురేంద్ర, బెస్త శంకర్,వీరాంజనేయులు, వడ్డే అంజి, ఐటిడిపి ఛాంపియన్ ముని, శివశంకర్, తిరుమలేష్, రామచంద్ర పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ ,మేజర్ న్యూస్ : నల్లమాడ మండల కేంద్రంలోని వివిధ ప్రమాదాల చోటు చేసుకుని మృతి చెందిన కుటుంబాలను షామీర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు నరసింహులు



భార్య సరస్వతమ్మ, ఎన్. బడవాండ్లపల్లి కి చెందిన వెంకటరాముడు కుటుంబాలను శుక్రవారం వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి లు పరామర్శించారు. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు రావాల్సిన వాటిని త్వరగా వచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలకు విఘాతం కలిగించే జీవోలను రద్దు చేయాలి..

### - హంద్రీనీవా కార్యాలయం వద్ద జలసాధన సమితి ఆధ్వర్యంలో రైతుల ధర్నా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా మాల్యాల నుంచి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల కాలువ వెడల్పు చేయుటకు జీడిపల్లి నుంచి కాలువ లైనింగు చేయటానికి ఎన్ డి ఏ చంద్రబాబు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు 404 - 405 లను రద్దు చేయాలని జలసాధన సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం హంద్రీనీవా చీఫ్ ఇంజనీర్ ఆఫీస్ వద్ద ధర్నా జల సధన సమితి అధ్యక్షులు రామకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి ,సాగునీటి రంగ నిపుణులు ఎస్ఎం భాష, రచయిత శాంతి నారాయణ తదితరులు మాట్లాడుతూ, ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని ఈ జీవోల వల్ల రాయలసీమ ప్రజలకు తీవ్రం నష్టం కలగజేస్తుందని, ఈ జీవోలను వెంటనే రద్దు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం రాయలసీమ నాలుగు జిల్లాలలో ఆరు లక్షల ఎకరాలకు ప్రధానంగా అనంతపురం జిల్లాలో 3,45,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా రూపకల్పన చేశారన్నారు. దీనికి విరుద్ధంగా ఈరోజు చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రయోజనాల్ని నీరు కార్చే విధంగా తీసుకు రావడం దురదృష్టకరమని అన్నారు. హంద్రీనీవా ప్రధాన ఉద్దేశం నెరవేరాలంటే మాల్యాల నుండి జీడిపల్లి వరకు పదివేల క్యూసెక్కులతో జీడిపల్లి నుండి గొల్లపల్లి వరకు 6000 అక్కడ నుండి మారాల వరకు 5000 క్యూసెక్కులు ,మారాల నుండి చెర్లోపల్లి వరకు 4500 క్యూసెక్కులు కాలువ వెడల్పు చేయాలని, మడకశిర బ్రాంచ్ కెనాల్ కు 1500



క్యూసెక్కులకు సామర్థ్యంతో వెడల్పు చేయాలని, కృష్ణా నది నుండి తెచ్చుకున్న నీటిని నిల్వ చేసుకోవడానికి అవసరమయ్యే ప్రాజెక్టులు నిర్మించాలని డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మించి, ఉమ్మడి అనంతరం జిల్లాలో నిర్దేశించిన విధంగా మూడు లక్షల 45 వేల ఎకరాలకు నీరు అందించాలని వక్తలు డిమాండ్ చేశారు.హంద్రీనీవా చీఫ్ ఇంజనీరు నాగరాజుకు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. చీఫ్ ఇంజనీర్ స్పందిస్తూ మాట్లాడుతూ జలసాధన సమితి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసులు ,జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, రైతు సంఘ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు మల్లికార్జున ,అఖిల భారత రైతు సంఘాల నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం నాయకులు కృష్ణ ,ఐఎఫ్టియు నాయకులు సురేష్, యేసు, జల సాధన సమితి నాయకులు పెద్దన్న, వీరనారప్ప, చంద్ర ,విద్యావంతుల వేదిక నాయకులు వెంకటేష్, నాయకులు నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానిస్తే సహించం : సాకే హరి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అంబేద్కర్ ను అవమానిస్తే సహించేదే లేదని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి హెచ్చరించారు.శుక్రవారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహం ముందు వి ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హెూం మంత్రి అమిత్ షా భారతదేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని తక్షణం కేంద్ర క్యాబినెట్ నుంచి తొలగించాలని జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి బి ఆర్ అంబేద్కర్ ను అమితంగా ఇష్టపడుతూ ఆయన పేరును మోడల్ గా తీసుకుంటున్నారని దీనిని జీర్ణించుకోలేని మనువాదులు ప్రజలకు దూరం చేయాలని కుట్రలు పన్నుతున్నాం్నారు. ఆ కోవలోనే నిండు సభలో అంబేద్కర్ పై చౌకబారు మాటలు మాట్లాడితే దేశ నలమూలాల నుండి వ్యతిరేకతకు తోక ముడిచి కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంబేద్కర్ అంబేద్కర్ అంటూ ఒక్కసారి కాదు వంద సార్లు గట్టిగా అరుస్తాం అడ్డు చెప్పడానికి మీరెవరంటూ మండిపడ్డారు. ఇప్పటికే బహుజనుల పట్ల మీ కపట ప్రేమ కనిపిస్తోందని కించపరుస్తూ రెచ్చగొట్టే విధానాలు మానుకోవాలని



సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిదాయకంగా వారి అడుగుజాడల్లో మెజార్టీ సబ్బండ కులాలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందుకు వస్తున్నాయని గ్రహించి విభజించి పాలించాలని కొత్త కుట్రలకు పన్నాగం పన్నుతున్నారన్నారు. దీనిపై బహుజన యువత మేలుకోని ప్రమాదం నుండి బయట పడాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు గోపాలకృష్ణ, బాలరాజు, రామకృష్ణ, ఆదెప్ప, నాగేంద్ర, ఈశ్వరయ్య, వెంకటేశు, కుళ్లాయప్ప, నరేష్, లక్ష్మయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**పామిడి మేజర్ న్యూస్:** పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం ఆవరణలో శుక్రవారం తహసీల్దారు శ్రీధరమూర్తి ఆద్వర్యంలో రైతు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024ను ప్రవేశపెట్టిన ప్రకారం ప్రజలకు భూమితో ఉండే అనుబంధం కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా వారి బిడ్డల భవిష్యత్తుకు ప్రధాన ఆసరా అందుకే ప్రతి ఒక్కరూ భూమిని తన ప్రాణంకన్నాఎక్కువగా చూసుకుంటారు. గత ప్రభుత్వం ఐదేళ్ళ కాలంలో భూకబ్జాలు, రికార్డుల మార్పులు రీసర్వే అంటూ రైతులకు లేని కష్టాలు తెచ్చిపెట్టింది.కాబట్టి భూ సమస్య పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు సమస్యల భూములు, భూములకు గల రస్తాలాంటి సమస్యలు వుంటే తెలుపవచ్చని, రైతులు అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు సమస్యలను పరిష్కరించుటకు గ్రామాల్లోకి వచ్చి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.ఈ అవకాశమును బాధితులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భూమి సమస్యలు కన్నా నివేసస్తలాల సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయని తెలిపారు. భూసమస్యలపై 32, అర్జీలు ఇతరసమస్యలపై 4 అర్జీలు మొత్తం 36 సమస్యలపై




అర్జీలువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత డిప్యూటీ ఎమ్మార్వో లక్షినారాయణరెడ్డి, రీసర్వేయర్ విజయకుమార్, విఆర్వోలు ఆర్ ఐ సర్వేయర్లు పామిడిలోని సచివాలయాల సిబ్బంది.రైతులు ఇతర బాదితులతోపాటు టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసులరెడ్డి, గౌస్, జింకలసంజీవ,మోహన్ కృష్ణ,రంగస్వామి, సుబ్బారెడ్డి, మండ్ల రాజు,సుధీర్, తదితరులు పాల్గొన్నారు.రెవెన్యూ సదస్సులకు రోజురోజుకి ఆదరణ పెరుగుతుంది రైతులు సామరస్యంగా సమస్యల పరిష్కారదిశగా నడుచుకుంటు న్నట్లుగా 21వ, తేదీ శనివారం ఎద్దులపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం..

**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిర మున్సిపల్ పరిధిలో గల చీపులేటి గ్రామంలో శుక్రవారం రోజు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ పడిపూజ కార్యక్రమంలో మడకశిర పట్టణ మరియు మండలాలలో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు పాల్గొని అభిషేక గణపతి పూజ పడిపూజ మంగళ వాయిద్యాలతో కోలాటాలు అయ్యప్ప స్వామి శరణు ఘోషతో భక్తి పాటలతో చీపులేటి గ్రామం మొత్తం మారుమోగింది ఈ పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు మరియు గ్రామంలోని మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధాలతో పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించారు.



## కంప చెట్లు తొలగింపు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం లో ని దొడగట్ట – బాధనహల్ వెళ్లే ప్రధాన రహదారి లో రోడ్డు ఇరువైపులా వేపుగా పెరిగిన కంపు చెట్లను ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సహకారంతో తొలగించారు. కంప చెట్ల వలన ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో నివారించడంలో మండలంలో తనదైన పాత్రతో ముందుకు వెళుతున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సహకారం మరువ లేదని స్థానికులు అన్నారు. ఎస్సై ఆదేశాల మేరకు స్థానిక తెదేపా నాయకుడు దొడగట్ట రామాంజనేయులు జెసిపి సహాయంతో కంపచెట్లు తొలగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంకోసమే రెవెన్యూ సదస్సులు..



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల మండల పరిధిలో గల మల్లినమడుగు పంచాయతీలో భూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ సదస్సు శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ప్రజలు తమ తమ సమస్యల వినతి పత్రాలను రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ వినతి పత్రాలను స్వీకరించిన రెవెన్యూ అధికారులు త్వరలోనే వీటిని పరిష్కరిస్తామని ప్రజలకు తెలియజేశారు. ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో తహసిల్దార్ షేక్షావలి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గురుమూర్తి స్వామి ,రెవెన్యూ అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాచేపల్లి గ్రామస్తులతో ఎస్సై ప్రత్యేక సమావేశం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని రాచేపల్లి గ్రామంలో గ్రామ ప్రజలతో శింగనమల ఎస్సై శరత్ చంద్ర ప్రత్యేక సమావేశం నిర్వహించారు.శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆదేశాల మేరకు ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని సూచించారు.సైబర్ నేరాలకు చాలా దూరంగా వుండాలని సూచించారు.కేబుల్ వైర్ల దొంగతనాలు,అక్రమ ఇసుక అక్రమ రవాణా వంటి వాటికి దూరంగా వుండాలన్నారు.ప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,సీట్ బెల్ట్ వినియోగించాలని తెలియజేశారు. అనవసరంగా రాత్రి సమయాలలో తిరగకూడదని తెలియజేశారు. వాహనదారులు ప్రమాదాల గురి కాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు .పబ్లిక్



ప్రదేశాలలో మద్యం సేవిస్తూ దొరికితే మాత్రం తప్పకుండా జరిమానాలు విధిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేశారు.అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్‌లో ఎస్ఎస్‌బిఎన్ మరోసారి విజయకేతనం

**– ఎస్ కె యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీలో 18వ సారి విజయ దుందుభి మోగించిన ఎస్ఎస్‌బిఎన్ కళాశాల జట్టు**
**– అద్భుత ప్రదర్శనతో భారీ విజయాల నమోదు – అభినందించిన కళాశాల యాజమాన్యం సభ్యులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎస్ కే యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీ విజేతగా 18వసారి ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల జట్టు విజయ దుందుభిని మోగించింది. అద్భుతమైన ప్రదర్శనతో అన్ని కేటగిరీలలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటూ విజేతగా నిలిచింది. అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో కదిరికి చెందిన బ్లూ మూన్ జట్టు పై ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల జట్టు విజయాన్ని నమోదు చేసింది. యస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కె యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు ఆర్డీటీ మైదానంలో నిర్వహించడం జరిగింది.మ్యాచ్ ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజీ ఏటీపీ మరియు బ్లూ మూన్ కళాశాల కదిరి మధ్య జరిగిన పోరులో, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజీ 259 /6 (25 ఓవర్లు),అర్జున్ టెండూల్కర్ 122 పరుగులు ,జయకృష్ణ 71 పరుగులు, బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కదిరి 169 /6 ప్రశాంత్ 42 పరుగులు , వెంకట సాయి 26 పరుగులు . ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజీ 90 పరుగుల



తేడాతో గెలుపొందింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన యస్వీ డిగ్రీ కళాశాల చైర్మన్ డా.సి. సోమశేఖర్ రెడ్డి గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీ ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్.కె. విశ్వవిద్యాలయం అనంతపురము, కన్వీనర్ డా. బి.జెస్సీ సెక్రటరీ స్పోర్ట్స్, కళాశాల చైర్మన్ సి. సోమశేఖర్ రెడ్డి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి , ఆర్గనైజింగ్ చైర్మన్ డా.ఎన్.ఏ.వి .ప్రసాద్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.శ్రీనివాసులు నాయక్, వివిధ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, క్రికెట్ క్రీడా కారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## గ్రామ - వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామ- వార్డు సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కే.హనుమంతు ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోపికృష్ణ , సెక్రెటరీ ఎస్.రాము నాయక్, ఏపీజేఏ సభ్యులు నాగరాజు, ఈశ్వరయ్య, సుధాకర్,ఆయుష్ ,సుధాకర్, నాగార్జున, నాగేశ్వరరావు, వినోద్ ,శ్రీరాములు, మౌల, సచివాలయం ఉద్యోగులు రామాంజనేయులు, మహేష్ నాయక్, శంకర్, భగీరథ, మణిదీప్, ముత్యాలప్ప ,ప్రదీప్, ఇస్మాయిల్, సాగర్, నరేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## అమిత్‌షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమీషాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద ఏఐఎస్ఎఫ్,ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్రీకృష్ణదేవరాల యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ పార్లమెంటులో బిజెపి అధికారంలో ఉందని అమిత్ షా భారతదేశానికి రాజ్యాంగం లిఖించిన అంబేద్కర్ పేరు పదేపదే కించపరిచి మాట్లాడడం రాజ్యాంగాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కించపరచిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ నాయకులు సాయి మహేష్,సుబ్బరాయుడు,శీను నాయక్, జగదీష్, అంబేద్కర్, అనిల్ నాయక్, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఇనుముల ప్రసాదు,సునీల్, సంజయ్ పాల్గొన్నారు.

## నేడు జీ తెలుగులో.. గణిత దినోత్సవం

అనంతపురం, డిసెంబర్ 20 మేజర్ న్యూస్: తెలుగు ప్రేక్షకుల ను అలరిస్తున్న జీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సన్నద్ధమైంది. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళు లర్పిస్తుంది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ఈనెల 22న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రేక్షకులను అలరించనున్నట్లు జీ తెలుగు సభ్యులు తెలిపారు. ఈ సినిమాలో మధ్య తరగతి కుటుంబానికి చెందిన భార్యా భర్తలు గణిత నియమాలకు సంబంధించిన సారాంశంగా ఈ సినిమా ముందుకు పోతుందని తెలుస్తోంది. కావున ఈ చిత్రాన్ని జీ తెలుగులో ప్రేక్షకులు వీక్షించి ఆనందం, విజ్ఞానం పొందాలని కోరుతున్నారు.




## గొర్రెలపై చిరుత దాడి..

గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలం మద్దనకుంట గ్రామంలో కాపు తిమ్మప్ప కు చెందిన గొర్రెలపై చిరుత దాడి చేసింది ఈ చిరుత దాడిలో కొన్ని గొర్రెలు గాయం డ్డాయి కొన్ని గొర్రెలు చనిపోవడం జరిగింది ఇలా చాలాసార్లు చిరుత దాడులు జరుగుతుండడంతో గ్రామ ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

